నేటి నిజం
తెలుగు దినపత్రిక
website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com
హైదరాబాద్ ఆదివారం 1-3-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 • Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :32 సంచిక:167 పేజీలు:6 వెల: రూ.1/-


### నేటి కందం- నేటికి అందం

జయసాల్మీరు పురంబున
జయఘోషల నడుమ నరయ సైనిక శక్తిన్
ప్రియమగు"ప్రచండ"యందున
పయనమ్మొనరించె రాష్ట్రపతి ముర్మూజీ !!

(యసాల్మీరులో సైనిక శక్తి యొక్క విన్యాసాలను తిలకించడానికిదేశీయంగా తయారు చేయబడిన "ప్రచండ" హెలికాప్టర్ లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రయాణం చేసి మన సైనిక శక్తుల ఆత్మనిర్భరతను అభినందించారు.)



-రాధశ్రీ
సెల్:9494481210

### చురక

ఢిల్లీ మద్యం కేసులో
డొల్లతనం బట్టబయలు
కోర్టుతీర్పు బయటపెట్టి
కొట్టివేసి దాని లయలు.
కేసుపెట్టి జైల్లో వేసే
కేంద్ర రాజకీయ కక్ష
ప్రతిపక్షం నాయకుల
పరువుదీసి వేసే శిక్ష



-వేల్పుల నారాయణ
9440433475

# కాకినాడలో భారీ పేలుడు..చెల్లాచెదురైన మృతదేహాలు..

## మంటల్లో చిక్కుకున్న కార్మికులు..
## 23 మంది కార్మికులు మృతి



కాకినాడ ఫిబ్రవరి 28: కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణ సంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు సంభవించింది. స్థానికు లు అగ్నిమాపక సిబ్బందికి సమా చారం ఇవ్వడంతో హుటావుటిన సంఘటన స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ఫ్యాక్టరీలో పనిచేసే 23 మంది కార్మికులు మంటల్లో చిక్కుకునట్లు అధికారులు తెలిపారు. వారిని బయటకి తీసుకురావాడనికి చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.

ఈ మంటల్లో చిక్కుకొని నలుగురు కార్మికులు మృతి చెందారు. పలువురి కార్మికుల పరిస్థితి విషమంగా ఉండడంతో అధికారులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుప్రతికి తరిలి స్తున్నారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికా రులు తెలిపారు. ప్రాథమికంగా భద్రతా ప్రమాణాలు పాటించ కపోవడం లేదా పేలుడు పదా ర్థాల నిల్వలో నిర్లక్ష్యం కారణమై ఉండవచ్చని అధికారులు అను మానిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారం భించారు. ఈ ఘటనపై సీఎం చంద్రబాబు ఆరా తీశారు. పేలు డు వివరాలు అధికారులు సీఎం తెలిపారు. వెంటనే ఘటనాస్థలికి వెళ్లాలని హోంమంత్రి అనితకి సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు.

### సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో బాణా సంచా తయారీ కేంద్రంలో పేలుడు ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదం తీరుపై సీఎం సమీక్ష జరిపారు. విజయనగరం పర్యటనలో ఉన్న సీఎంకు ఈ ప్రమాద ఘటన వివ రాలను అధికారులు తెలిపారు.

విజయనగరం నుంచే ఉ న్నతాధికారులతో సీఎం ఆరా తీశారు. ప్రమాదానికి కారణాలు ప్రస్తుతం అక్కడ అందుతున్న సహాయక చర్యలపై అధికారులను ప్రశ్నించారు. ప్రమాదం జరిగిన సూర్య ఫైర్ వర్క్స్ లో 20 మంది వరకు పని చేస్తున్నారని ధికారులు తెలిపారు. పెద్ద సంఖ్యలో బాణసంచా తయారీదారులు ప్రాణాలు కోల్పోవడం పై సీఎం విచారం వ్యక్తం చేశారు. మంత్రు లను, ఉన్నతాధికారులను ఘటనా స్థలానికి వెళ్లాలని సీఎం ఆదేశించారు.

### కార్మికులను ఆదుకుంటాం మంత్రి అచ్చెంనాయుడు

కాకినాడ జిల్లా వేట్లపాలెం సమీపంలోని బాణసంచా కర్మా గారంలో జరిగిన భారీ పేలుడు ఘటనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు తీవ్రగ్భ్రాంతి వ్యక్తం చేశారు . ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కార్మికుల కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు గాయపడిన వారికి మెరుగైన వైద్య చికిత్స అందించాలని జిల్లా అధికారు లను ఆదేశించారు . ఘటన జరిగిన వెంటనే సహాయక చర్యలు వేగవంతం చేయాలని, అగ్నిమాపక సిబ్బంది మరియు రెస్క్యూ బృందాలు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు.

ఈ ప్రమాదానికి గల కారణా లపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుం డా భద్రతా ప్రమాణాలను మరి ంత కఠినంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు . ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉ ంటుందని, అవసరమైన సహాయాన్ని వెంటనే అందిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.

### మెరుగైన వైద్యం అందించండి -మంత్రి సత్యకుమార్ యాదవ్

వెట్లపాలెంలో బాణా సంచా పేలుడు ఘటనపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్గ్భ్రాంతి వ్యక్తం చేశారు. తక్షణ వైద్య సహాయక చర్యలు చేపట్టాలని వైద్య శాఖ కార్యదర్శి, డీఎంఈ, డీహెచ్ ఎంవో ను ఆదేశించారు. సూపర్ స్పెషాలిటీ వైద్యులు, ఇతర సిబ్బనీదిని ప్రమా దం స్థలానికి వెంటనే పంపాలని ఆదేశించారు. అంబులెన్సు లు అందుబాటులో ఉంచాలని , ప్రాథమిక సమాచారం ప్రకారం ఏడుగురు చనిపోయారని మం త్రికి అధికారులు వివరించారు.

# శారదా పీఠం భూములపై సీఎం రేవంత్ కీలక నిర్ణయం

హైదరాబాద్, ఫిబ్రవరి 28:కోకాపేట శారదా పీఠం భూములపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి (అఓ ఖీవలజీనిబిష్ట్ర ఖీవటటఎ) కీలక నిర్ణయం తీసుకున్నారు. జలమండలికి కేటాయించిన భూ కేటాయింపులు రద్దు చేశారు. ఆ భూములను శారదా పీఠానికే కొనసాగించాలని ఆదేశాలు జారీ చేశారు. నిర్మాణాల తాజా స్థితి తెలియజేయనందుకు.. అధికారులపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి శ్రీధర్‌బాబును కలిసి వివరాలు ఇవ్వాలని శారదా పీఠం ప్రతినిధులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. కోకాపేట భూముల వ్యవహారంపై ప్రభుత్వం సీరియస్ అయింది.

# 'హెచ్‌పీవీ' వ్యాక్సినేషన్ డ్రైవ్‌కు శ్రీకారం చుట్టిన తెలంగాణ ప్రభుత్వం



హైదరాబాద్, ఫిబ్రవరి 28:మహిళల ప్రాణాలను హరిస్తున్న గర్భాశయ క్యాన్సర్ (సర్వైకల్ క్యాన్సర్) నివారణ దిశగా తెలంగాణ ప్రభుత్వం శనివారం హ్యూమన్ పాపిలోమా వైరస్ వ్యాక్సిన్ పంపిణీకి శ్రీకారం చుట్టింది. హైదరాబాద్‌లోని కింగ్ కోఠి హాస్పిటల్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ డ్రైవ్‌ను ప్రారంభించారు ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఆడ బిడ్డల ఆరోగ్యాన్ని కాపాడేందుకు ఒక బృహత్తర కార్య క్రమానికి శ్రీకారం చుట్టాం. మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, కాలుష్యం కారణంగా దేశ వ్యాప్తంగా క్యాన్సర్ మహమ్మారి కోరలు చాస్తోంది. దురదృష్టవశాత్తు, మన రాష్ట్రంలో కూడా ఏటా 55,000 నుండి 60,000 క్యాన్సర్ కేసులు నమో దవుతున్నాయి. రాబోయే ఐదేళ్లలో ఈ సంఖ్య మరో 10% పెరుగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కేన్సర్ వైద్య సేవలు కేవలం హైదరాబాద్‌కే పరిమితం కాకుండా, ములుగు, ఆదిలాబాద్ వంటి మారుమూల జిల్లాల్లో కూడా ఇప్పుడు కీమోథెరపీ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం. దేశంలో మహిళల్లో వచ్చే క్యాన్సర్లలో సర్వైకల్ కేన్సర్ రెండవ స్థానంలో ఉంది. మన రాష్ట్రంలో ఏటా సగటున 3,200 మంది మహిళలు ఈ క్యాన్సర్ బారిన పడుతున్నారు. ఈ క్యాన్సర్ 99.7% మంది పేషెంట్లకు హ్యూమన్ పాపిలోమా అనే వైరస్ వల్లే వస్తుంది. వైరస్‌ను అంతం చేయడానికే.. ఈ రోజు కేంద్ర ప్రభుత్వ సహకారంతో, రాష్ట్రవ్యాప్తంగా HPV వ్యాక్సినేషన్ డ్రైవ్ కు శ్రీకారం చుట్టాం. ఈ డ్రైవ్‌లో భాగంగా, 14 ఏళ్లు నిండి, 15 ఏళ్లు లోపు ఉన్న బాలిక లందరికీ మనం వ్యాక్సిన్ వేయబోతున్నాం. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.5 నుండి 4 లక్షల మంది బాలికలకు రాబోయే 3 నెలల్లో వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుంది. బయట ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఈ 'గార్డాసిల్' వ్యాక్సిన్ ఒక్క డోసు వేసుకోవాలంటే 3,000 నుండి 4,000 రూపాయలు అవుతుంది. కానీ, ప్రభుత్వం దీనిని పూర్తిగా ఉచితంగా అందిస్తోంది. నేటి నుంచి 3 నెలల వరకూ వ్యాక్సినేషన్ కార్యక్రమం కొనసాగనుంది. నెల రోజుల వరకూ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్స్, ఏరియా హాస్పిటల్స్, కమ్యునిటీ హెల్త్ సెంటర్లతో పాటు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ టీకా లభిస్తుంది. త్వరలోనే పీహెచ్‌సీల్లో కూడా అందుబాటులోకి తీసుకొస్తాం. తల్లిదండ్రులందరికీ నా విజ్ఞప్తి. మీ ఇంట్లో 14 ఏళ్ల ఆడబిడ్డ ఉంటే, వెంటనే ముందుకు వచ్చి ఈ టీకా ఇప్పించండి. మన ఆడబిడ్డల భవిష్యత్తును, తద్వారా తెలంగాణ భవిష్యత్తును కాపాడుకుందాం' అని అన్నారు.

## అమెరికా, ఇజ్రాయెల్ వైమానిక దాడులు..
# ఇరాన్‌లో 40 మంది విద్యార్థులు మృతి






టెహ్రాన్, ఫిబ్రవరి 28: అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా ఇరాన్‌పై వైమానిక దాడులకు పాల్పడ్డాయి.

అయితే మినాబ్‌లోని బాలికల ప్రాథమిక పాఠశాలపై క్షిపణులు పడ్డాయి. ఈ పేలుడులో సుమారు 40 మంది విద్యార్థినులు మరణించారు. మరో 45 మంది తీవ్రంగా గాయపడ్డారు. దీంతో మృతుల సంఖ్య పెరుగవచ్చని తెలుస్తున్నది. దక్షిణ ఇరాన్‌లోని హోర్మోజ్‌గాన్ ప్రావిన్స్‌లో ఉన్న మినాబ్‌లో ఇరాన్ పారామిలిటరీ దళం రివల్యూషనరీ గార్డ్‌కు చెందిన మిలటరీ బేస్ ఉన్నది. దీని లక్ష్యంగా జరిగిన అమెరికా, ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో బాలికల స్కూల్ ధ్వంసమైనట్లు తెలుస్తున్నది.

మరోవైపు ఇరాన్ ప్రతిదాడులకు దిగింది. ఇజ్రాయెల్ వాణిజ్య నగరం టెల్‌అవివ్‌పై క్షిపణులతో విరుచుకుపడింది. అలాగే గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపై దాడి చేసింది. బహ్రెయిన్, అబూదాబీ, ఖతార్, కువైట్, ఇరాన్‌లోని అమెరికా ఆర్మీ, నేవీ బేస్‌లను ఇరాన్ టార్గెట్ చేసింది. బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించింది. దుబాయ్‌లో మరో భారీ పేలుడు శబ్దం వినిపించినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ పేర్కొంది. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ దాడులు గల్ఫ్ ప్రాంతంలో మరో యుద్ధానికి దారితీస్తున్నాయి.టెహ్రాన్‌లోని ఖమేనీ ఇంటి దగ్గర జరిగిన భారీ నష్టాన్ని తాజాగా విడుదలైన ఉపగ్రహ చిత్రం స్పష్టంగా చూపిస్తోంది. ఖమేనీ, మసౌద్ పెజెష్కియన్ ఈ దాడుల నుంచి క్షేమంగా బయటపడ్డారని వార్తలు వస్తున్నాయి. అయితే ఇరాన్‌కు చెందిన పలువురు సీనియర్ కమాండర్లు, పాలనా విభాగంలోని అత్యున్నత హోదాల్లో ఉన్న అధికారులు ప్రాణాలు కోల్పోయినట్టు సమచారం. అలాగే ఇజ్రాయెల్ దాడుల కారణంగా మినాబ్‌లోని ఓ బాలికల పాఠశాల తీవ్రంగా ధ్వంసమైంది. కనీసం 40 మంది బాలికలు చనిపోయినట్టు వార్తలు వస్తున్నాయి. పదుల సంఖ్యలో పిల్లలు తీవ్ర గాయాల పాలైనట్టు సమాచారం

అణు ఒప్పందంపై అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు విఫలం కావడంతో యుద్ధ మేఘాలు కమ్ముకుంటున్నాయి. తమ షరతులకు ఒప్పుకోవాల్సిందేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేసినా.. ఇరాన్ పట్టించుకోలేదు. దీంతో శనివారం ఉదయం ఇరాన్‌పై దాడులు ప్రారంభమయ్యాయి. ఆ దాడులకు ప్రతిగా ఇరాన్ సైన్యం కూడా రంగంలోకి దిగింది ఇజ్రాయెల్ వైపు క్షిపణులను ప్రయోగించింది. అలాగే పలు గల్ఫ్ దేశాల్లో ఉన్న అమెరికా సైనిక స్థావరాలపై బాంబుల వర్షం కురిపించింది. బహ్రెయిన్, కువైట్, ఖతార్, ఇరాక్, జోర్డాన్, యూఏఈ సహా 10 దేశాల్లోని అమెరికా స్థావరాలపై క్షిపణులతో విరుచుకుపడింది.

# రహస్య ప్రదేశానికి ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ



టెహ్రాన్, ఫిబ్రవరి 28: ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా యుద్ధం మొదలు పెట్టాయి. 'ఆపరేషన్ షీల్డ్ ఆఫ్ జూడా' పేరుతో ఇజ్రాయెల్ క్షిపణులు, బాంబులతో ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై శనివారంనాడు విరుచుకుపడింది. ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా ఖమేనీ కార్యాలయం సమీపంలో దాడులు జరిగాయి. ఖమేనీ, అధ్యక్ష భవనాలే టార్గెట్‌గా ఈ మెరుపు దాడులు జరిగినట్టు చెబుతున్నారు. దాడుల సమయంలో ఖమేనీ టెహ్రాన్‌లో లేరని తెలుస్తోంది. ఇప్పటికే ఆయనను సురక్షిత ప్రాంతానికి తరలించినట్టు చెబుతున్నారు. అయితే ఆయనను ఎక్కడకు తరలించారు, ఎప్పుడు తరలించారనే వివరాలు వెల్లడికాలేదు.

ఖమేని ఇరాన్ వదిలి వెళ్లాలని, లేదంటే విడిచిపెట్టేది లేదని ట్రంప్ ఇప్పటికే హెచ్చరించారు. దీంతో ఖమేనీ లక్ష్యంగానే అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడులు మొదలుపెట్టినట్టు కథనాలు వెలువడుతున్నాయి.

ఇరాన్‌పై అమెరికా బలగాలు పెద్దఎత్తున సైనిక చర్యకు దిగినట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఇందుకు సంబంధించిన 8 నిమిషాల వీడియోను ట్రంప్ తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. వాషింగ్టన్ సైనిక చర్యను ఆయన సమర్థించుకున్నారు. ఇరాన్ పాలకుల నుంచి అమెరికా ప్రజలకు ఉన్న ముప్పును తప్పించేందుకే సైనిక చర్యలకు దిగామన్నారు. ఇరాన్ కార్యక్రమాలు అమెరికాకు, అమెరికా బలగాలకు, విదేశాల్లోని తమ స్థావరాలు, ప్రపంచంలోని తమ మిత్రదేశాలకు ముప్పుగా ఉన్నాయన్నారు.

ఇరాన్ ప్రతిదాడులు

మరోవైపు, ఇజ్రాయెల్‌పై ఇరాన్ ప్రతీకార దాడులు చేపట్టింది. ఇజ్రాయెల్‌తో పాటు పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్టు తెలుస్తోంది. యూఏఈ, కువైట్, ఖతర్‌లలో పేలుళ్లు వినిపించినట్టు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. బహ్రెయిన్‌లోని అమెరికా నేవీ 5వ ఫ్లీట్‌పై క్షిపణి దాడి జరిపినట్టు ఆ దేశం ధృవీకరించింది. ఇరాన్ ఉద్రిక్తతల నేపథ్యంలో బహ్రెయిన్ బేస్ నుంచి ఇప్పటికే తమ నౌకలను అమెరికా నేవీ ఉపసంహరించుకున్నట్టు చెబుతున్నారు. ఖతర్ రెండు ఇరాన్ క్షిపణులను అడ్డుకున్నట్టు తెలుస్తోంది.

# మదీనా బస్సు ప్రమాద బాధితులకు పరిహారం అందజేసిన సీఎం రేవంత్



హైదరాబాద్, ఫిబ్రవరి 28: సౌదీ అరేబియాలోని మదీనా సమీపంలో నవంబర్ 17, 2025న జరిగిన ఘోర బస్సు ప్రమాదంలో 44 మంది హైదరాబాద్ వాసులు సజీవ దహనమైన విషయం తెలిసిందే. మదీనా బస్సు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎక్స్‌గ్రేషియా అందజేశారు. 44 మంది మృతుల కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల చొప్పున, గాయపడిన ఒకరికి రూ.3 లక్షల పరిహారం అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు.

మదీనా ప్రమాదం గురించి తెలియగానే సహాయ చర్యలపైన కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడానని ప్రస్తావించారు. మంత్రి అజారుద్దీన్‌ను వెంటనే మదీనా పంపించానుని గుర్తుచేశారు. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం ఇవ్వాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణ యం తీసుకున్నామని తెలిపారు. దేశం బయట జరిగే ప్రమా దాలకు ప్రభుత్వాలు పరిహారం చెల్లించ దని.. కానీ బాధితుల కు టుంబాల పరిస్థితి చూసి సహా యం ప్రకటించామని అన్నారు. నాంపల్లి అగ్నిప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబాలను కూడా ఆదుకున్నామని పేర్కొన్నారు.

తమ ప్రభుత్వం అండగా ఉంటుందనే నమ్మకాన్ని ప్రజకు కలిగించామని చెప్పుకొచ్చారు. అందుకే కుటుంబాలను సెక్రటేరియట్‌కి పిలిచి పరిహారం అందించామని వివరించారు. ఇది ప్రజల ప్రభుత్వమని.. ఆందోళన చెందొద్దని అన్నారు. ప్రజల కష్టం, ఆనందంలో మీతో ఉంటుందని ధైర్యం చెప్పారు. ఈ నెల ముస్లింలకు చాలా పవిత్రమైనదని..అంతా కలిసి మెలిసి ముందుకెళ్దామని పిలుపునిచ్చారు. కొడంగల్‌లో 2009 నుంచి ప్రతి సంవత్సరం ప్రతి మండలం నుంచి ఒకరి చొప్పున తాను హజ్‌కు పంపిస్తున్నానని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# ఆంధ్రాలో నాకు అభిమానులు ఉన్నారు: వీహెచ్

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 28: తనకు రాజ్యసభ సీటు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానాన్ని కలిసి కోరారని మాజీ ఎంపీ వి. హనుమంతరావు (వీహెచ్) వెల్లడించారు. గత పదేళ్ల నుంచి తనకు ఏ పదవి లేదని గుర్తు చేశారు. ఆయన పార్టీ కోసం.. ప్రజల కోసం తాను పని చేస్తున్నానని పేర్కొన్నారు.

శనివారం న్యూఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నేతలతో వీహెచ్ సమావేశమయ్యారు. ఈ భేటీ అనంతరం వీహెచ్ విలేకర్లతో మాట్లాడుతూ.. రాజ్యసభ సీటు ఇవ్వాలని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని కలిసి కోరానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ మహేశ్ కుమార్ గౌడ్ మీద తనకు నమ్మకం ఉందని తెలిపారు. తనకు న్యాయం జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

# విపత్తు సమయంలో ప్రతి పౌరుడు ఒక యోధుడు కావాలి

## (01 మార్చి "ప్రపంచ పౌర రక్షణ దినం" సందర్భంగా)

ఎస్ఎల్‌బిసి సొరంగంలో చిక్కుకొని పోయిన ఎనిమిది మందిని కాపాడడానికి దేశంలోని ప్రముఖ విపత్తు నిర్వహణ నిష్ణాత సంస్థలు సమన్వయంతో పని చేసినప్పటికీ ఎలాంటి ఫలితం లభించలేదు. ఇలాంటి సందర్భాల్లోనే పౌర రక్షణ లేదా సివిల్ డిఫెన్స్ విభాగాలు తమ అమూల్య సేవలను అందిస్తాయి. పౌర రక్షణకు ప్రభుత్వ ప్రత్యేక యంత్రాంగం ఉన్నప్పటికీ ప్రతి పౌరుడు కనీస అవగాహన కలిగి ఒక పౌర రక్షకుడిగా అన్ని వేళల్లో సిద్ధంగా ఉండాలి. విపత్తులు చెప్పి రావు. సత్వరమే స్పందించని యెడల ఆస్తి ప్రాణ నష్టాలు నమోదు అవుతాయి. విపత్తు నియంత్రణకు పౌరులు సైనికుల్లా ముందుకు రావాలి. విపత్తు నిర్వహణ విభాగాలకు తమ తోడ్పాటును అందించాలి.

### ప్రపంచ పౌర రక్షణ దినం:

విపత్తు నిర్వహణ ద్వారా నష్టాలను తగ్గించడానికి 'అంతర్జాతీయ పౌర రక్షణ సంస్థ' చొరవతో 1990 నుంచి ప్రతి ఏట 01 మార్చి రోజున "ప్రపంచ పౌర రక్షణ దినం" లేదా "వరల్డ్ సివిల్ డిఫెన్స్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది. పౌర రక్షణ సంస్థలు లేదా సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్లు ఆపద కాలాలు, ఆకస్మిక విపత్తులు, అత్యవసర సేవలను అందించడం, పలు సంస్థల సమన్వయ సహకారాలు, ప్రజల చొరవతో మెరుగైన విపత్తు స్పందన కొనసాగిస్తూనే ఉన్నాయి. ప్రకృతి విపత్తులెన్నో వరదలు, భూకంపాలు, అగ్ని ప్రమాదాలు, అంతర్గత సంక్షోభాలు, యుద్ధాలు, ఆకస్మిక ప్రమాదాలు లాంటివి జరిగినపుడు పౌర రక్షణ సేవలు అందించడం జరుగుతుంది. పౌర రక్షణ సేవకుల శిక్షణ, అవగాహన, ప్రచారం, అత్యవసర అభ్యాసాలు లాంటివి నిర్వహించడం నిరంతరం జరుగుతూనే ఉన్నది.

### ప్రపంచ పౌర రక్షణ దినం-2026 ఇతివృత్తం:

2026 ప్రపంచ పౌర రక్షణ దినం ఇతివృత్తంగా "సుస్థిర భవిష్యత్తుకు పర్యావరణ ప్రమాదాల నియంత్రణ (మేనేజింగ్ ఎన్విరాన్‌మెంటల్ రిస్కు ఫర్ ఏ రిసిలియెంట్ అండ్ సస్టేనబుల్ ఫ్యూచర్)" అనబడే అంశాన్ని నిర్ణయించి అవగాహన కల్పిస్తున్నారు. విపత్తుల సమయంలో పౌర రక్షణ విభాగాలు ముందస్తు హెచ్చరికలు చేయడం,ప్రాణ ఆస్తి నష్టాలను తగ్గించడం, వైద్య సేవలు- ప్రథమ చికిత్స సేవలతో ఈపదల్లో కూరుకుపోయిన వారిని కాపాడడం, సమాజాన్ని జాగృత పరచడం, విపత్తు నిర్వహణ సంస్థల సమన్వయ సహకార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.

మానవాళికి ఆకస్మికంగా వచ్చిపడే విపత్తుల నుంచి తక్కువ నష్టాలతో బయట పడడానికి మనకి మనమే రక్షణ కల్పించుకోవాలి. ప్రతి పౌర సమూహంలో ఒక విపత్తు నిర్వహణ సంఘం ఏర్పడి తగు శిక్షణను పొంది ఉండడం మంచిది.



-ఆచార్య బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# పోఖ్రాన్ ఫైరింగ్ రేంజ్ వేదికగా 'వాయు శక్తి-2026'

## విన్యాసాలను ప్రత్యక్షంగా వీక్షించిన భారత రాష్ట్రపతి

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 28: భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము ఈ రోజు రాజస్థాన్‌లోని జైసల్మేర్‌లో గల పోఖ్రాన్ ఫైరింగ్ రేంజ్ వేదికగా జరిగిన 'వాయు శక్తి-2026' విన్యాసాలను వీక్షించారు. వాయు శక్తి ఒక నిర్మాణాత్మక కార్యాచరణ కథాంశాన్ని అనుసరిస్తూ ప్రత్యక్ష, సమగ్ర పోరాట దృశ్యాన్ని ప్రదర్శించింది. ఈ ప్రదర్శనకు హాజరైన ప్రముఖుల్లో రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్, వైమానిక దళాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏ.పీ. సింగ్ ఉన్నారు.

వాయు శక్తి-2026 భారత వైమానిక దళ ధైర్యాన్ని, అంకిత భావాన్ని, వృత్తిపరమైన నైపుణ్యాన్ని ప్రదర్శించింది. నిర్మాణాత్మక, అనుకరణ యుద్ధ పరిస్థితుల్లో వేగంగా, కచ్చితత్వంతో దాడులు చేయగల సామర్థ్యాన్ని ప్రదర్శించే ప్రాథమిక లక్ష్యంతో ఈ విన్యాసాలను నిర్వహించారు. వివిధ యుద్ధ విమానాలు, రవాణా విమానాలు, దాడులు చేసేందుకు ఉపయోగించే హెలికాప్టర్లు ఈ విన్యాసాల్లో నిర్దేశిత లక్ష్యాలను విజయవంతంగా ఛేధించాయి.ఎడారిలో విమానాల ఉరుముల గర్జన, కచ్చితత్వంతో కూడిన బాంబు దాడులు భారత వైమానిక దళ ఆధునిక పోరాట బలాన్ని, కార్యాచరణ సంసిద్ధతను స్పష్టంగా ప్రదర్శించాయి. రాఫెల్, సుఖోయ్-30 ఓఐఎ, హెచ్‌ఏఎల్ తేజస్, మిరాజ్ 2000 వంటి భారత వైమానిక దళ అధునాతన యుద్ధ విమానాలు, గాలి నుంచి భూమి పై లక్ష్యాలను ఛేధించే బాంబు లు, క్షిపణులను ఉపయోగించి కచ్చితత్వంతో లక్ష్యాలను నాశనం చేశాయి. శత్రువుల బంకర్‌లు, రన్‌వేలు, కమాండ్ సెంటర్‌లను కచ్చితత్వంతో లక్ష్యంగా చేసుకు న్నాయి. బోయింగ్ అపాచీ, బోయింగ్ చినూక్ హెలికాప్టర్లు తక్కువ ఎత్తులో ఉన్న రాకెట్, గన్ ఫైరింగ్ డ్రిల్‌లు, క్షతగాత్రుల తరలింపు కార్యకలాపాలు, కష్టతరమైన యుద్ధరంగ భూభాగాలకు పరికరాల రవాణాను విజయవంతంగా నిర్వహించాయి.'వాయు శక్తి-2026' మందు గుండు సామగ్రి ప్రదర్శనతో పాటుగా సాంకేతికత, ఏకీకరణ, వేగవంతమైన ప్రతిస్పందన సామర్థ్యాల సమన్వయ ప్రదర్శనగా నిలిచింది. ఈ విన్యాసాలు పగలు, రాత్రి వేళల పరిస్థితుల్లో పోరాట కార్యకలాపాలకు సంసిద్ధతను ప్రదర్శించింది. ఇది గగన తల ఆధిపత్యం, నేలపై మద్దతు, సరుకుల రవాణా మద్దతు వంటి సమగ్ర యుద్ధకాల కార్య కలాపాలను విజయవంతంగా పరీక్షించింది. వాయుశక్తి-2026 బహు విధ దళాలకు, జాతీయ భద్రతా వ్యూహానికి మూలాధారంగా ఐఏఎఫ్ సంసిద్ధతను పునరుద్ఘాటించింది.

## జైసల్మేర్‌లోని వైమానిక దళ స్థావరంలో తేలికపాటి పోరాట హెలికాప్టర్ 'ప్రచండ్' లో ప్రయాణించిన రాష్ట్రపతి

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 28:రాజస్థాన్‌లోని జైసల్మేర్ వైమానిక దళ స్థావరంలో ఈ రోజు (2026 ఫిబ్రవరి 27)న తేలికపాటి పోరాట హెలికాప్టర్ 'ప్రచండ్'లో రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్ము ప్రయాణించారు. ఇదివరకు, 2023లో సుఖోయ్ 30 ఎంకేఐ, 2025లో రాఫెల్ యుద్ధ విమానాల్లో రాష్ట్రపతి ప్రయాణించారు.

ప్రచండ్ మిషన్‌లో భాగంగా రెండు హెలికాప్టర్లు కలిసి పాల్గొన్నాయి. ముందు భాగంలో ఉన్న హెలికాప్టరులో రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్ము గ్రూప్ కెప్టెన్ నయన్ శాంతిలాల్ బహువాతో ఉండగా, రెండో హెలికాప్టరులో వైమానిక దళ ప్రధానాధికారి ఎయిర్ చీఫ్ మార్షల్ ఎ.పి. సింగ్‌తో పాటు గ్రూప్ కెప్టెన్ ఎ. మహేంద్ర ప్రయాణించారు. దాదాపు 25 నిమిషాల పాటు ప్రచండ్ మిషన్ కొనసాగింది. దీనిలో భాగంగా వారు గడీసర్ సరస్సు, జైలస్మేర్ దుర్గం మీదుగా వెళ్లి ఒక ట్యాంకు లక్ష్యాన్ని ఛేదించారు.

ఆ తరువాత రాష్ట్రపతి తన భావాలను సందర్శకుల పుస్తకంలో రాశారు. "దేశీయంగా రూపొందించిన తేలికపాటి పోరాట హెలికాప్టర్ 'ప్రచండ్'లో ప్రయాణించడం మరపురాని అనుభవం. దేశ రక్షణ సామర్థ్యాల పట్ల నా మది మరోసారి గర్వంతో నిండిపోయింది. ఈ దాడిని విజయవంతంగా నిర్వహించినందుకు భారతీయ వైమానిక దళానికీ, జైసల్మేర్ వైమానిక దళ స్థావరానికి చెందిన బృందానికీ అభినందనలు " అని ఆమె తన సందేశంలో పేర్కొన్నారు.

# విద్యార్థులు లక్ష్యసాధనకు కష్టపడి చదవాలి



అమరావతి, ఫిబ్రవరి 28: ఎ.కొండూరు మండలంలోని పలు పాఠశాలలను ఎన్.టి. ఆర్ జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్.చంద్రకళ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. పాఠశాలల తనిఖీల్లో భాగంగా శనివారం డీఈఓ చంద్రకళ ఎ.కొండూరు మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని, రామచంద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి తనిఖీ నిర్వహించారు.

ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో జరుగుతున్న ఎర్త్ ఫిల్లింగ్, మెస్ డోర్ల ఏర్పాటు, శానిటేషన్, డార్మిటరీలు, ఎలక్ట్రికల్ పనులతో పాటు విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు తరగతి వారీగా పర్యవేక్షించారు. పాఠశాల విద్యాభివృద్ధికి సంబంధించి పలు అంశాలపై ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు.

పబ్లిక్ పరీక్షల దృష్ట్యా ఇంటర్మీడియట్, పదవ తరగతి విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. విద్యార్థులు గొప్ప లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, లక్ష్యసాధనకు కష్టపడి చదవాలని దిశానిర్దేశం చేశారు. చక్కగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని, చదువుతున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని, విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇ బాలాజీ, జీసీడీ ఓ,బి. విశ్వభారతి, ఎం ఈ ఓ టు ఈ ఎల్ సి కేశవరావు, ప్రధానోపాధ్యాయులు సుల్తానా, ఎన్. విజయసుందరి పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులను నిలదీసిన కౌన్సిలర్లు..

-కోతుల బావి స్థలం పై కౌన్సిల్ సమావేశం రసా భాస..

-కోతుల బావి స్థలం మున్సిపాలిటీదా,లేక ఆలయందా?? తేల్చా లంటూ చైర్మన్ పోడియం ముందు కౌన్సిలర్లు ఆందోళన..

-సమావేశంలో ఆలయ ప్లకార్డులు పట్టుకొని నిరసనకు కూర్చున్న కౌన్సిలర్లు..

-ఆలయం చుట్టూ పాతిన బండలను తొలగించాలని డిమాండ్..

-బండలను తొలగించి,ఆలయ భూములను కాపాడాలని,మున్సిపల్ అధికారులను ఆదేశించిన చైర్మన్ రఘు..



అమరావతి, ఫిబ్రవరి 28: కోతుల బావి (శ్రీ ఆంజనేయ స్వామి) సర్వే నం. 321 లో 33 సెంట్ల స్థలం మున్సిపాలిటీదా.. లేదా దేవాలయందా తేల్చాలంటూ కౌన్సిలర్లు అధికారులను నిలదీశారు. దీంతో శనివారం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కె యస్ రఘు ఆధ్వర్యంలో నిర్వహించిన సాధారణ సమావేశం రసా భాసగా మారింది. కోతుల బావి స్థలంకు చారిత్రక ఆధారాలు ఉన్నాయని అలాంటప్పుడు ఆ స్థలాన్ని అన్యాక్రాంతంగా ఇతరులకు అప్పగించే ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసమని పలువురు కౌన్సిలర్లు ప్రశ్నించారు. కౌన్సిలర్ దయాసాగర్ చైర్మన్ పోడియం ముందు బైఠాయించి పరదాలు కట్టి దేవుని విగ్రహాలను తొలగించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు.. స్థలం మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ గతంలో మాదిరిగా విధాతథంగా ఉంచితే ఎలాంటి సమస్యలు ఉండవని సూచించారు.

అందుకు సభ్యులు మండిపడుతూ అధికారుల అత్యుత్సాహం హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయంటూ ఆరోపించారు తక్షణమే దీనిపై సమాధానం ఇవ్వాల్సిందేనని కో ఆప్షన్ సభ్యురాలు శాంతి డిమాండ్ చేశారు. ఎమ్మిగనూరు పట్టణం లో ఎలాంటి మతకోలలో లేవని మతసామరస్యంతో అందరూ సోదరుభావం కలిగి జీవిస్తున్నా మని ఈ సంస్కృతిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ముక్తకంఠంతో అరిచారు. అందుకు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రఘు మాట్లాడుతూ తక్షణమే ఆలయం చుట్టూ పాతిన బండలను తీసివేసి ఆలయ స్థలాన్ని పరిరక్షించాలని అధికారులను ఆదేశించారు. అలాగే జిల్లా రెవెన్యూ అధికారులతో సర్వే చేయించి స్థలంపై ఉన్న సమస్యను తొలగించాలని సభ్యులు ఇచ్చిన వినతిపత్రానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### మున్సిపల్ స్థలాలను కాపాడాల్సిన బాధ్యత కమిషనర్ దే

పట్టణ పరిధిలోని మున్సిపల్ స్థలాలను కాపాడాల్సిన బాధ్యత మున్సిపల్ కమిషనర్ గా తనపై ఉందని కమిషనర్ గంగిరెడ్డి స్పష్టం చేశారు. సభ్యులు గతంలో సమా చార హక్కు చట్టం ద్వారా సర్వేనెంబర్ 321 లో 33 సెంట్లు స్థలం లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టారు అని అడిగిన ప్రశ్నకు చేపట్టలేదని సమాధానం ఇచ్చిన తప్పు 33 సెంట్లు స్థలం ఆలయం లేనని తాము ఇవ్వలేదన్నారు. అయినా స్థలం సర్వే చేసి దాని హద్దులు నిర్ణయించాల్సింది రెవెన్యూ యంత్రాంగమేనని ఆయన చెప్పుకొచ్చారు.

## ప్రధానిని కలిసిన విఖ్యాత మలయాళీ సాహితీవేత్తలు... రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చినందుకు కృతజ్ఞతలు

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 28:కేరళ పేరును కేరళంగా మార్చడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతూ ప్రముఖ మలయాళీ సాహితీవేత్తల బృందం ఈ రోజు ప్రధానమంత్రిని కలిసింది.

ప్రముఖ మలయాళ సాహితీవేత్తలను కలవడం తనకెంతో సంతోషాన్నిచ్చిందనీ, వారితో చర్చలు అత్యంత జ్ఞానదాయకంగా సాగాయనీ ప్రధానమంత్రి పేర్కొన్నారు. అంతేకాకుండా కేరళం రాష్ట్రం పట్ల, మలయాళ భాష పట్ల వారి మమకారానికీ, అంకితభావానికీ ఈ సమావేశం అద్దం పట్టిందంటూ కొనియాడారు.

"కేరళ పేరును కేరళంగా మార్చడం పట్ల కృతజ్ఞతలు తెలిపేందుకు వచ్చిన ప్రముఖ మలయాళ సాహితీవేత్తల బృందానికి స్వాగతం పలకడం సంతోషాన్నిస్తోంది. వారితో చర్చలు అత్యంత జ్ఞానదాయకంగా సాగాయి. కేరళం రాష్ట్రం పట్ల, మలయాళ భాష పట్ల వారి మమకారానికి, అంకితభావానికి ఈ సమావేశం అద్దం పట్టింది.

# భారతదేశంలో తయారైన మొదటి సెమీ కండక్టర్ మెమరీ మాడ్యూల్స్ వాణిజ్య ఉత్పత్తి, రవాణా ప్రారంభం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 28:భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఫిబ్రవరి 28, 2026న గుజరాత్‌లో పర్యటిస్తారు. ఆ రోజున మధ్యాహ్నం 3:45 గంటలకు సనంద్‌లో మైక్రాన్ సెమీ కండక్టర్ టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన సెమీ కండక్టర్ అసెంబ్లీ, టెస్ట్, ప్యాకేజింగ్ (ఏటీఎంపీ) కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తారు.

సనంద్ ఏటీఎంపీ కేంద్రం నుంచి తొలి స్వదేశీ సెమీ కండక్టర్ మెమరీ మాడ్యూల్స్ వాణిజ్య ఉత్పత్తి, రవాణా ప్రారంభం కావటం, భారత సెమీకండక్టర్ తయారీ ప్రయాణంలో కీలక ఘట్టాన్ని సూచిస్తుంది. ప్రపంచ సెమీ కండక్టర్ విలువ వ్యవస్థలో భారత్ స్థానాన్ని బలోపేతం చేయటంలో ఇది కీలక ముందడుగు.

ఈ ప్రాజెక్టుకు సెప్టెంబర్ 23న భూమి పూజ చేశారు. ఇండియా సెమీకండక్టర్ మిషన్ (ఐఎస్ఎం) ద్వారా ఆమోదం పొందిన మొదటి ప్రతిపాదన ఇది. రూ. 22,500 కోట్ల వ్యయంతో ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అనుమతి లభించిన వెంటనే పనిని ప్రారంభించటం, దేశంలోనే వ్యూహాత్మక సెమీకండక్టర్ పెట్టుబడులను వేగవంతం చేయటంలో ప్రభుత్వ నిబద్ధతను సూచిస్తుంది.

సనంద్ ప్లాంట్‌లో సుమారు 5,00,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో పరిశుభ్రమైన గదులు ఉంటాయి. ప్రపంచంలోనే అతిపెద్ద, ఎక్కువ ఎత్తులో నిర్మించిన అత్యంత పరిశుభ్రమైన గదులతో ప్రత్యేక సౌకర్యం గల కేంద్రంగా ఇది నిలుస్తుంది. కృత్రిమ మేధ, గరిష్ఠ సామర్థ్యం గల కంప్యూటింగ్ రంగాల్లో వస్తున్న వేగవంతమైన మార్పుల వల్ల ప్రపంచవ్యాప్తంగా మెమరీ, స్టోరేజ్ సొల్యూషన్స్‌కు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చటమే లక్ష్యంగా ఈ కేంద్రాన్ని రూపొందించారు.మైక్రాన్ సంస్థ గ్లోబల్ తయారీ నెట్‌వర్క్ నుంచి అత్యాధునిక డైనమిక్ రాండమ్ యాక్సెస్ మెమరీ (డీఆర్ఏఎం), ఎన్ఏఎన్‌డీ సెమీ కండక్టర్ వేఫర్లను పూర్తిస్థాయి మెమరీ, స్టోరేజ్ ఉత్పత్తులుగా సనంద్‌లోని ఏటీఎంపీ కేంద్రం మారుస్తుంది. ఇవి ప్రపంచవ్యాప్తంగా వినియోగదారుల అవసరాలను తీరుస్తాయి.

# సచివాలయంలో బాధ్యతల స్వీకరణ

అమరావతి, ఫిబ్రవరి 28:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయి ప్రసాద్ శనివారం ఎపి సచివాలయంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఇప్పటి వరకు సిఎస్ గా పని చేసిన కె.విజయానంద్ శనివారం పదవీ విరమణ చేస్తుండడంతో ఆయన నుండి సాయి ప్రసాద్ సిఎస్ గా బాధ్యతలు స్వీకరించారు.ముందుగా తిరుమల తిరుపతి దేవస్థానం, విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానాల వేద పండితుల ఆశ్వీర్వచనాల మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమం అనంతరం ఉ.11.33 గం.లకు సిఎస్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు.

ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు ఎస్.ఎస్.రావత్, యం.టి.కృష్ణ బాబు, ఎక్స్ అఫిషియో స్పషల్ సిఎస్ బి.రాజశేఖర్ తదితర ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్య కార్యదర్శులు శ్యామల రావు, ముఖేశ్ కుమార్ మీనా, కాంతిలాల్ దండే తదితర ముఖ్య కార్యదర్శులు, ఎస్.సత్యనారాయణ, ఎంఎం నాయక్, ప్రతిభాదేవి తదితర కార్యదర్శులు, వివిధ శాఖాధిపతులు, రాష్ట్ర సచివాలయం సహా వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సిఎస్ కు పుష్పగుచ్ఛాలు అందించి శుభా కాంక్షలు తెలిపారు. అలాగే రాష్ట్ర 20 సూత్రాల కార్యక్రమం అమలు చైర్మన్ లంకా దినకర్ సహా వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు శుభాకాంక్షలు తెలిపారు.ఇంకా వివిధ శాఖల అధికారులు,ఉద్యోగులు సిఎస్ సాయి ప్రసాద్ కు శుభాకాంక్షలు తెలిపారు.

1991 ఐఏఎస్ బ్యాచ్ ఎపి క్యాడర్ కు చెందిన సాయి ప్రసాద్ ఎంటెక్ పట్టభద్రులు కాగా 1991 సెప్టెంబరు 15న ఐఏఎస్ కు ఎంపికై 1992 జూన్ నుండి 1993 మే వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వరంగల్ అసిస్టెంట్ కలక్టర్ గా పని చేశారు.అనంతరం 1993 సెప్టెంబరు నుండి 1995 ఏప్రిల్ వరకు పాడేరు అసిస్టెంట్ కలక్టర్ గా,1995 ఆగస్టు నుండి 1997 మార్చి వరకు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గా పని చేశారు.అనంతరం 1997 మే నుండి 1998 ఆగస్టు వరకు కడప జాయింట్ కలక్టర్ గా,2000 జూలై నుండి 2003 జూన్ వరకూ కర్నూల్ కలక్టర్ గా, 2003 జూన్ నుండి 2003 అక్టోబరు వరకు చిత్తూరు జిల్లా కలక్టర్ గాప పనిచేశారు. 2003 అక్టోబరు నుండి 2004 ఆగస్టు వరకు ఎపి ట్రాన్సుకో జెఎండిగా,2004 ఆగస్టు నుండి 2006 మే వరకు ఇపిడిపిసిఎల్ సిఎండిగా,2006 మే నుండి 2010 ఫిబ్రవరి వరకు ఎపి సిపిడిసిఎల్ సిఎండిగా పని చేశారు.2010 ఫిబ్రవరి నుండి 2011 అక్టోబరు వరకు ఎపి హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ గా పని చేశారు.అనంతరం 2011 అక్టోబరు నుంచి 2014 జూన్ వరకు కేంద్ర ప్రభుత్వ ఇంధన శాఖ సంయుక్త కార్యదర్శిగా పనిచేశారు. తదుపరి 2014 జూన్ నుండి 2016 ఫిబ్రవరి వరకు సియం కార్యదర్శిగా,2016 ఫిబ్రవరి నుండి 2019 మే వరకు సియం ముఖ్య కార్యదర్శిగా పని చేశారు.తదుపరి 2020 జనవరి నుండి 2022 ఫిబ్రవరి వరకు ఎపి సోలార్ పవర్ కార్పొరేషన్ ప్రవేట్ లిమిటెడ్ కు సిఎండి గాను, ఇంధన శాఖ ఎక్స్ అఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీగాను పని చేశారు.


## FORM IV

(See rule 8)

| | |
|---|---|
| 1. Place of Publication | : HYDERABAD |
| 2. Periodicity of the Publication | : DAILY |
| 3. Printer's Name<br>Whether Citizien of India<br>(If foreigner, state the country of origin)<br>Address | : VEENADAS<br><br><br>: VEENA DAS<br>SRT-74<br>Jawahar Nagar<br>Hyderabad-500 020 |
| 4. Publisher's Name<br>Whether Citizen of India | : VEENA DAS<br>: Yes |
| 5. Editor's Name<br>Whether Citizen of India<br>(If foreigner, state the country of origin)<br>Address | : B. DEVA DAS<br>: Yes<br>: -<br><br>: SRT-74<br>Jawahar Nagar,<br>Hyderabad-500 020 |
| 6. Name and address of Individuals who own the Newspaper and partners or shareholders holding more than one percent of the totoal capital. | :VEENA DAS<br>SRT-74<br>Jawahar Nagar,<br>Ashok Nagar,<br>Hyderabad-500 020 |

I, VEENA DAS , herfeby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
VEENA DAS,
Publisher

March 1st 2026

# నేడు తమిళనాడు, పుదుచ్చేరిల్లో ప్రధాని పర్యటన

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 28:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2026 మార్చి 1న తమిళనాడు, పుదుచ్చేరిలలో పర్యటిస్తారు. రాజస్థాన్, గుజరాత్ పర్యటన అనంతరం.. ఫిబ్రవరి 28 రాత్రి దాదాపు 9 గంటల సమయంలో ప్రధానమంత్రి చెన్నై చేరుకుంటారు.

మార్చి 1న ఉదయం 11:45 గంటల సమయంలో పుదుచ్చేరిలో రూ. 2,700 కోట్లకు పైగా విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభించి, జాతికి అంకితం చేసి, శంకుస్థాపన చేస్తారు. ఈ సందర్భంగా సభనుద్దేశించి ప్రసంగిస్తారు.

అనంతరం ఆయన మధురైకి బయల్దేరి మధ్యాహ్నం 3 గంటల సమయంలో రూ. 4,400 కోట్లకు పైగా విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించి, జాతికి అంకితం చేసి, శంకుస్థాపన చేస్తారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తారు. సాయంత్రం దాదాపు 4 గంటల సమయంలో ప్రధానమంత్రి మధురై తిరుప్పరంకుండ్రంలోని అరుళ్మిగు సుబ్రమణ్యస్వామి ఆలయాన్ని దర్శించి, అక్కడ పూజలు చేస్తారు.

పుదుచ్చేరిలో మౌలిక సదుపాయాలు, పట్టణ సేవలు, పారిశ్రామికాభివృద్ధి, విద్య, ఆరోగ్య సంరక్షణ, సుస్థిరాభివృద్ధిని బలోపేతం చేయడం లక్ష్యంగా చేపట్టిన పలు ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభించి, జాతికి అంకితం చేస్తారు. మరికొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేస్తారు.

పలు కీలక కార్యక్రమాలను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. పీఎం ఇ-బస్ సేవా పథకం కింద ఎలక్ట్రిక్ బస్సుల ప్రారంభం, స్మార్ట్ సిటీ మిషన్ కింద సమీకృత కమాండ్, కంట్రోల్ కేంద్రం, నవీకరణ - సమీకరణ - సుస్థిరత దిశగా నగరంలో పెట్టుబడుల (సీఐటీఐఐఎస్) కింద ఆర్థికంగా వెనుకబడిన వర్గాల కోసం నిర్మించిన గృహ సముదాయాలు ఇందులో ముఖ్యమైనవి. వీటితోపాటు పుదుచ్చేరి ప్రభుత్వం చేపట్టిన కీలకమైన మురుగునీటి నిర్వహణ, నీటి సరఫరా ప్రాజెక్టులను కూడా ఆయన ప్రారంభిస్తారు. అలాగే కరైకల్ లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సమ్మిళిత ఇంజినీరింగ్ విభాగం - డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం బ్లాక్, గంగా హాస్టలును ప్రారంభించనున్నారు. జిప్మర్‌లో ప్రాంతీయ క్యాన్సర్ కేంద్రం ఆధునికీకరణ పనులను, పాండిచ్చేరి విశ్వవిద్యాలయంలోని కొత్త అనుబంధ భవనాలను, తరగతి గదులను, హాస్టళ్లను కూడా శ్రీ మోదీ ప్రారంభిస్తారు. ఈ ప్రాజెక్టులు ఈ ప్రాంతంలో ఉన్నత విద్యను, ఆరోగ్య రక్షణ మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేస్తాయి.

750 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న కరాసూర్ - సేదరాపేట పారిశ్రామిక వాడను ప్రధానమంత్రి జాతికి అంకితం చేయనున్నారు. ఇందులో ఫార్మా పార్కు, టెక్స్‌టైల్ పార్కు, ఐటీ పార్కు, ఐఐటీ మద్రాసుకు చెందిన అత్యాధునిక పరిశోధన - అభివృద్ధి కేంద్రం, జిప్మర్‌కు చెందిన అధునాతన ఆరోగ్య రక్షణ సౌకర్యాలు ఏర్పాటు కాబోతున్నాయి. ఈ ప్రాంతంలో పారిశ్రామిక వృద్ధికి, ఉపాధి కల్పనకు అవి పెద్దపీట వేయనున్నాయి.

పుదుచ్చేరి ప్రాంత వాసులకు స్వచ్ఛమైన, రక్షిత తాగునీటిని అందించేలా తాగునీటి సరఫరా వ్యవస్థలను మెరుగుపరిచే పలు ప్రాజెక్టులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. వీటితోపాటు ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన (పీఎంజీఎస్‌వై) కింద 41 గ్రామీణ రహదారుల నిర్మాణం, పుదుచ్చేరిలో వారసత్వ నగరం అభివృద్ధి, మిష్టి (తీర ప్రాంత ఆవాసాలు, ప్రత్యక్ష ఆదాయాల కోసం మడ అడవుల కార్యక్రమం) పథకం కింద మడ అడవుల పునరుద్ధరణ పనులకు కూడా ఆయన శంకుస్థాపన చేయనున్నారు. అలాగే నీటి సరఫరా, పారిశుధ్య రంగాల్లోని ఇతర ప్రాజెక్టులతోపాటు.. పునరుద్ధరించిన పంపిణీ రంగ పథకం (ఆర్డీఎస్ఎస్) కింద చేపట్టే విద్యుత్ రంగ ప్రాజెక్టు పనులను కూడా ఆయన ప్రారంభిస్తారు.

మూలధన పెట్టుబడి కోసం రాష్ట్రాలకు ప్రత్యేక సాయం (ఎస్ఏఎస్‌సీఐ) పథకం కింద పట్టణ రహదారులు, మురుగు నీటి పారుదల వ్యవస్థలు, ప్రభుత్వ భవనాలు, విద్యార్థుల వసతి గృహాలు, క్రీడా సౌకర్యాల వంటి కీలక రంగాలకు సంబంధించిన వివిధ ప్రాజెక్టులకు కూడా ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. వాస్తవానికి ఈ పథకం రాష్ట్రాలకు మాత్రమే పరిమితమైనప్పటికీ, పుదుచ్చేరిని కూడా ఇందులో చేర్చడానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. దీనివల్ల ప్రజా వినియోగం కోసం ఉద్దేశించిన మౌలిక సదుపాయాలు, ఉమ్మడి వినియోగ సదుపాయాలను మెరుగుపరిచేందుకు అవసరమైన మూలధన ఆస్తుల నిర్మాణానికి పనులు చేపట్టే అవకాశం లభిస్తుంది.

మదురైలో ప్రధానమంత్రి

మదురైలో రవాణా సదుపాయాలను పెంపొందించడం, రాకపోకలను సులభతరం చేయడం, ప్రాంత ఆర్థికాభివృద్ధిని వేగవంతం చేయడం లక్ష్యంగా.. రూ. 4,400 కోట్లకు పైగా విలువైన మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభించి, జాతికి అంకితం చేస్తారు. మరికొన్ని ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా సభనుద్దేశించి ప్రసంగిస్తారు.

జాతీయ రహదారి-332 (ఎ)లోని మరక్కాణం - పుదుచ్చేరి సెక్షనును జాతీయ రహదారి - 87లోని పరమకుడి -రామనాథపురం సెక్షనును నాలుగు వరుసల రహదారులుగా విస్తరించే పనులకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. మరక్కాణం - పుదుచ్చేరి సెక్షనును నాలుగు వరుసల రహదారిగా విస్తరించడం వల్ల పుదుచ్చేరి పట్టణ ప్రాంతాల్లో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది. ప్రయాణ సమయం గంట నుంచి దాదాపు 30 నిమిషాలకు.. అంటే 50 శాతం వరకు తగ్గుతుంది. ఈ ప్రాజెక్టు ప్రధాన జాతీయ, రాష్ట్ర రహదారుల మధ్య నిరంతరాయమైన అనుసంధానాన్ని కల్పిస్తుంది. అలాగే మామల్లాపురం (మహాబలిపురం), కల్పక్కం అణు విద్యుత్ కేంద్రం, ఆరోవిల్ వంటి ప్రముఖ ప్రాంతాలకు రవాణా సదుపాయాన్ని మెరుగుపరుస్తుంది. తీరప్రాంత గ్రామాలు, విల్లుపురం జిల్లా కేంద్రం మధ్య అనుసంధానాన్ని బలోపేతం చేస్తూ.. ఈ ప్రాంతంలో పర్యాటక రంగానికి, ఆర్థిక కార్యకలాపాలకు ఇది ఊతమిస్తుంది.

జాతీయ రహదారి - 87 లోని పరమకుడి- రామనాథపురం సెక్షనును నాలుగు వరుసల రహదారిగా విస్తరించడం వల్ల మదురై, రామేశ్వరం, ధనుష్కోడి వంటి ప్రధాన ఆధ్యాత్మిక క్షేత్రాలకు వేగవంతమైన రవాణా సౌకర్యం లభిస్తుంది. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రయాణ సమయం గంట నుంచి సుమారు 35 నిమిషాలకు.. అంటే 40 శాతం వరకు తగ్గుతుంది. మదుర్తై, రామేశ్వరాల్లోని ప్రధాన రైల్వే స్టేషన్లను, మదురై విమానాశ్రయాన్ని, ఐఎన్ఎస్ పరందూను, అలాగే పంబన్, రామేశ్వరాల్లోని చిన్న ఓడరేవులను అనుసంధానిస్తూ... బహువిధ అనుసంధానాన్ని (మల్టీ మోడల్ కనెక్టివిటీ) ఇది బలోపేతం చేస్తుంది. పీఎం గతి శక్తి సూత్రాలకు అనుగుణంగా చేపల వేట క్లస్టర్లు, ప్రత్యేక ఆర్థిక మండలి, మెగా ఫుడ్ పార్కు, టెక్స్‌టైల్ క్లస్టర్ వంటి కీలక ఆర్థిక కేంద్రాలను ఈ కారిడార్ ఏకం చేస్తుంది. తద్వారా ఈ ప్రాంతంలో వాణిజ్యం, పరిశ్రమలు, సామాజిక-ఆర్థికాభివృద్ధిని ఇది వేగవంతం చేస్తుంది.

ప్రయాణికుల సౌకర్యార్థం, రైల్వే కార్యకలాపాల సామర్థ్యాన్ని పెంపొందించడంతోపాటు రాష్ట్రంలో రైల్వే అనుసంధానాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా చేపట్టిన పలు రైల్వే మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభించి, జాతికి అంకితం చేస్తారు.

అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఆధునిక హంగులతో తీర్చిదిద్దిన 8 రైల్వే స్టేషన్లను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. తమిళనాడులోని మొరప్పూర్, బొమ్మిడి, శ్రీవిల్లిపుత్తూరు, చోళవందన్, మనప్పారై, పొల్లాచ్చి జంక్షన్, కరైక్కుడి జంక్షన్, తిరువారూర్ జంక్షన్ స్టేషన్లు ఈ జాబితాలో ఉన్నాయి. స్థానిక నిర్మాణ శైలి, సాంస్కృతిక సౌందర్యం ఉట్టిపడేలా తీర్చిదిద్దడమే కాకుండా.. ప్రయాణికుల అవసరాలకు ప్రాధాన్యమిస్తూ ఈ స్టేషన్లను ఆధునికీకరించారు. మెరుగైన ప్రవేశ మార్గాలు, అధునాతన స్టేషన్ భవనాలు, ఆధునిక వెయిటింగ్ హాళ్లు, లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఆధునికీకరించిన ప్లాట్‌ఫాంలు, దివ్యాంగులకు అనుకూలమైన ప్రత్యేక సదుపాయాలను వీటిలో ఏర్పాటు చేశారు.

చెన్నై బీచ్ - చెన్నై ఎగ్మోర్ మధ్య నిర్మించిన నాలుగో రైల్వే లైన్‌ను ప్రధానమంత్రి జాతికి అంకితం చేయనున్నారు. అదనపు ప్రయాణికులు, సరుకు రవాణా రైలు సర్వీసులు నడిపేందుకు వీలు కల్పించడం ద్వారా.. చెన్నై సబర్బన్ రైలు నెట్‌వర్కు సామర్థ్యాన్ని ఈ రైలు మార్గం గణనీయంగా పెంచుతుంది. తద్వారా రోజూ ప్రయాణాలు సాగించే లక్షలాది మంది ఉద్యోగులు, ఐటీ నిపుణులు, విద్యార్థులు, వర్తకులకు ఇది ఎంతగానో మేలు చేస్తుంది.

తమిళనాడులో ప్రసార సేవలను మరింత బలోపేతం లక్ష్యంగా కుంభకోణం, యెర్కాడ్, వెల్లూరుల్లో మూడు కొత్త ఆకాశవాణి ఎఫ్ఎమ్ రిలే ట్రాన్స్‌మిటర్లను ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. ఈ ట్రాన్స్‌మిటర్ల ద్వారా ప్రాంతీయ ప్రసార పరిధి విస్తరించడమే కాకుండా.. అంతరాయం లేకుండా ఎఫ్ఎమ్ ప్రసారాలు అందుబాటులోకి వస్తాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ప్రభుత్వ ప్రసార సేవలు ప్రజలకు మరింత చేరువవుతాయి.

# అత్యధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయాలి..




అమరావతి, ఫిబ్రవరి 28:జనసేన ఉద్యమి సభ్యత్వాలు అత్యధిక సంఖ్యలో నమోదు చేయాలని ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సాధకులకు పిలుపునిచ్చారు. శనివారం అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదుపై నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ నిరంతర పర్యవేక్షణతో పిఠాపురం స్థాయిలో సభ్యత్వ నమోదు కావాలని కోరారు. ప్రణాళికతో ప్రతి గ్రామంలో జనసేన సభ్యత్వాలు నమోదు చేయాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమిలో ఆశించిన భాగస్వామ్యం పొందాలంటే, సభ్యత్వ నమోదు కీలకం అన్నారు.

అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ జనసేన పార్టీ ద్వారా నామినేటెడ్ పదవులు తీసుకున్న 175మంది అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పదవి బాధ్యతను గుర్తించి అందుకు అనుగుణంగా తమ బాధ్యతగా పని చేయాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో పార్టీ నాయకులు, నామినేటెడ్ పదవుల వారు తమ గ్రామ సాధకులకు తప్పనిసరిగా లక్ష్య సాధనకు సహకరించాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యతకు పార్టీ సభ్యత్వాలే కొలమానం, పార్టీ బలం చూపించే ఆస్కారంగా గుర్తించాలని సూచించారు. దీనికి తోడు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లను కూడా దృష్టిలో ఉంచుకుని, ప్రతి గ్రామంలో పార్టీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ సామాజిక వర్గాల నుంచి పార్టీలో చేరే వారి సంఖ్య పెరిగేందుకు శ్రద్ధ చూపాలని సూచించారు.

జిల్లా పార్టీ అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ సారథ్యంలో అవనిగడ్డ నియోజకవర్గం అత్యధిక సభ్యత్వాలు సాధించాలని కోరారు. నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ మాట్లాడుతూ గత ఏడాది నమోదైన సభ్యత్వాలు, రెండు రోజులుగా నమోదైన సభ్యత్వాల గణాంకాలు, తాజాగా అత్యధిక రెన్యూవల్స్, నూతన సభ్యత్వాలు చేసిన వారి పేర్లు వివరించారు. నియోజకవర్గంలో సాధకులు ప్రతి ఒక్కరూ తమ గ్రామాల్లో సభ్యత్వ నమోదు ప్రారంభించి లక్ష్యాలు సాధించాలని సూచించారు.

అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, రాష్ట్ర మత్స్యకార విభాగం కార్యదర్శి లంకె యుగంధర్, పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, చల్లపల్లి, కోడూరు మండల పార్టీ అధ్యక్షులు చోడగం విమల్ కృష్ణ, మర్రె గంగయ్య, పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకటనాథ్ ప్రసాద్, ఏఎంసీ వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, జిల్లా కార్యదర్శులు గాజుల శంకరరావు, కొండవీటి సునీత, ఐటీ కో-ఆర్డినేటర్ కొండవీటి శివరాం, డీసీ చైర్మన్లు, దేవస్థానం చైర్మన్లు, పీఏసీఎస్ చైర్మన్లు, నీటి సంఘం అధ్యక్షులు, ఏఎంసీ డైరెక్టర్లు, టీసీ ఉపాధ్యక్షులు, ఆసుపత్రి డైరెక్టర్లు, నీటి సంఘాల డైరెక్టర్లు, సొసైటీ డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సాధకులు, ఐటీ కో-ఆర్డినేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాజుల శంకరరావు రూపొందించిన పోస్టర్లు ఆవిష్కరించారు.

# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం..

## -ఎంపీ కేశినేని శివనాథ్ చొరవతో ఏ.కొండూరు మండలానికి కృష్ణాజలాలు..



విజయవాడ, తిరువూరు నియోజకవర్గంలోని ఏ.కొండూరు మండల ప్రజలకు దశాబ్దాలుగా వెంటాడుతున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. ఎంపీ కేశినేని శివనాథ్ కృషితో జల్ జీవన్ మిషన్ కింద నిర్మిస్తున్న కృష్ణాజలాల ప్రాజెక్ట్ తుది దశకు చేరుకుంది. కిడ్నీ బాధితులకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో సుమారు రూ.50 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ ద్వారా మండలంలోని 38 గ్రామాలకు ఇంటింటా పైపు కనెక్షన్లు అందించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

ప్రాజెక్ట్ పనులను ఎంపీ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సీపీడబ్ల్యూఎస్ విస్తరణను వేగవంతం చేశారు. మండలంలోని 56,481 జనాభాకు ఉపయోగపడే విధంగా 43 పాత ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకులను మరమ్మతులు చేయడంతో పాటు 12 కొత్త ట్యాంకులు నిర్మించారు. ఇబ్రహీంపట్నం వి.టి.పి.ఎస్ కెనాల్ నుంచి శుద్ధి చేసిన నీటిని కుదప వరకు పంపించి, అక్కడి నుంచి విస్సన్నపేట, గంపలగూడెం మార్గంగా ఏ.కొండూరు మండలంలోని అన్ని గ్రామాలకు సరఫరా చేసేలా పైప్‌లైన్ వ్యవస్థ ఏర్పాటు చేశారు.

2023లో మంజూరైన ఈ ప్రాజెక్ట్ గతంలో నిర్లక్ష్యానికి గురైనప్పటికీ, ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంపీ కేశినేని శివనాథ్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ పనులను వేగవంతం చేశారు. ట్రయల్ రన్‌కు ముందు జనవరి 10న కోడూరు, పెద్దతండా గ్రామాల్లో స్వయంగా పర్యటించి ట్యాంకుల నిర్మాణం, పైప్‌లైన్ పనుల నాణ్యతను పరిశీలించారు.

మార్చి నెలలోనే ప్రాజెక్ట్ ప్రారంభానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లేదా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరయ్యే అవకాశం ఉంది. తాత్కాలికంగా ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా సీకేడీ ప్రభావం అధికంగా ఉన్న 21 గ్రామాలకు కుదప సంప్ నుంచి రోజూ 4000 లీటర్ల సామర్థ్యంతో ట్యాంకర్ల ద్వారా తాగునీరు సరఫరా చేసే ఏర్పాట్లు చేశారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చే వరకు ఈ విధానం కొనసాగనుంది.

కుమ్మరికుంట్ల, పాత రేపూడి, కొత్త రేపూడి, ఈస్ట్-వెస్ట్ మాధవరం, మెట్ట తండా, రేపూడి తండా, కృష్ణారావుపాలెం, మాన్సింగ్ తండా, కేస్య తండా, పెద్ద తండా, చైతన్య నగర్, చీమలపాడు, వెంకట తండా, లక్ష్మీపురం, దీప్లా నగర్, కరుణాపురం, కొండూరు తండా, ఏ.కొండూరు, పాత కొండూరు, అట్లప్రగడ, గొల్లమందల, గొల్లమందల తండా, రామచంద్రాపురం, కంభంపాడు, కోడూరు, మారేపల్లి, గ౦ని చి౦త ల పా డ౦, పోలిసెట్టిపాడు, కోమటికుంట, గోపాలపురం, వల్లంపట్ల, కొత్తూరు, హరిజనవాడ, వడ్డెర బజార్, జీల్లకుంట, రెడ్డి బజార్, జానలగడ్డ గ్రామాలు ఈ ప్రాజెక్ట్ ద్వారా లబ్ధి పొందనున్నాయి.

ఇంటింటికి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందుబాటులోకి రానుండటంతో ఏ.కొండూరు మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సుదీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం చూపినందుకు ఎంపీ కేశినేని శివనాథ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

# అగ్ని ప్రమాద నిరోధక అవగాహన కార్యక్రమం



అమరావతి, ఫిబ్రవరి 28: విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలతో అగ్ని ప్రమాదాలను నిరోధించడానికి శనివారం ఉదయం విశ్వ వాణి స్కూల్, పటమట, అనురాధ హాస్పిటల్, ఎలక్ట్రికల్ హై టెన్షన్ లైన్, భారతి నగర్ ను ఆకస్మిక తనిఖీ చేసారు వి యం సి సిబ్బంది.

ఈ కార్యక్రమంలో అగ్ని ప్రమాదం జరగకుండా ఉండేందుకు తీసుకోవాల్సిన నిరోధక చర్యలు, అగ్ని ప్రమాద నిరోధక పరికరాలను ఉపయోగించు విధానం, అగ్ని ప్రమాదం జరిగినప్పుడు మంటలను ఎలా అర్పాలి, ఎటువంటి పరికరాలను ఉపయోగించాలి, ఫైర్ స్ప్రింక్లర్స్, స్మోక్ డిటెక్టర్స్ ఎక్కడెక్కడ అమర్చాలి, వాటి వలన స్మోక్ అలారం ఎలా వస్తుంది, అగ్ని ప్రమాదం జరగకుండా కాంప్లెక్స్ చుట్టూ ఫైర్ సేఫ్టీ మెజర్స్ ఏమేం ఉండాలి వంటి విషయాలపై వారికి అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ నరేష్, సిబ్బంది పాల్గొన్నారు.

# లింగాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ..

## -లబ్ధిదారుని ఇంటికే వెళ్లి పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీనివాసరావు

అమరావతి, ఫిబ్రవరి 28: గంపలగూడెం మండలం లింగాల గ్రామంలో మిర్యాల స్వామికి రూ.62,394 విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కును శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాసరావు వారి ఇంటి వద్ద అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా లబ్ధిదారుని ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేణుగోపాల రెడ్డి, సీనియర్ నాయకులు బుస కృష్ణ, కృష్ణయ్య, మల్లవరపు చైతన్య, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# చంద్రశేఖర్ ఆజాద్ జీవిత పాఠాన్ని తెలిపే సంస్కృత సుభాషితాన్ని పంచుకున్న పీఎం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 28:భరతమాత వీరపుత్రుడు, ప్రసిద్ధ విప్లవకారుడు చంద్ర శేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నివాళులు అర్పించారు.

బానిస సంకెళ్ల నుంచి భరతమాతను విముక్తి చేసేందుకు ఆజాద్ సర్వస్వాన్ని త్యాగం చేశారని, ఆయన చేసిన కృషిని దేశం ఎల్లప్పుడూ స్మరించుకుంటుందన్నారు.

అమరుడైన విప్లవకారుడి వారసత్వాన్ని స్మరించుకుంటూ.. అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడాలన్న దృఢ సంకల్పమే నిజమైన పరాక్రమానికి నిదర్శనమని చంద్రశేఖర్ ఆజాద్ జీవితం నిరూపిస్తుందని ప్రధానమంత్రి అన్నారు. మాతృభూమి కోసం ఆయన చేసిన త్యాగం, దేశం లోని ప్రతీ తరానికి స్ఫూర్తి దాయకమని శ్రీ నరేంద్ర మోదీ తెలిపారు.

"భరతమాత వీరపుత్రుడు చంద్రశేఖర్ ఆజాద్ వర్ధంతి సందర్భంగా నా హృదయపూర్వక నివాళులు. బానిస సంకెళ్ల నుంచి భరతమాతకు విముక్తి కల్పించేందుకు ఆయన సర్వస్వం త్యాగం చేశారు. దేశం ఆయన్ని ఎల్లప్పుడూ స్మరించుకుంటుంది.

అన్యాయానికి వ్యతిరేకంగా నిలబడాలనే సంకల్పం లోనే నిజమైన శౌర్యం ఉందని విప్లవకారుడు చంద్రశేఖర్ ఆజాద్ జీవితం నిరూపిస్తుంది. మాతృభూమి కోసం ఆయన చేసిన త్యాగం దేశం లోని ప్రతీ తరానికి స్ఫూర్తినిస్తుంది."ముల్లోకాల్లోనూ శౌర్యానికి మించినది లేదు. జీవ, నిర్జీవ ప్రపంచాన్ని పోషించే, భద్రత కల్పించే ప్రాథమిక శక్తి శౌర్యం. గౌరవం, సుసంపన్నత, కర్తవ్యం ధైర్యవంతుడి పరాక్రమంలోనే ఉంటాయి"

# కనకదుర్గమ్మను దర్శించుకున్న మంత్రి..



అమరావతి, ఫిబ్రవరి 28:తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శనివారం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపై వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానంలో అమ్మవారిని దర్శించుకున్నారు.

ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ బి.వి. రెడ్డి, సూపరింటెండెంట్ జగదీష్ కలిసి ప్రోటోకాల్ ప్రకారం దైవదర్శన ఏర్పాట్లు చేశారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వేద పండితులు మంత్రికి ఆశీర్వచనం అందించారు. అనంతరం ఆలయ అధికారులు ప్రసాదం, శేషవస్త్రాన్ని అందజేసి సత్కరించారు.

# కరుణగిరి వద్ద ట్రాఫిక్ నిబంధనలు..

## -కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్రా మహోత్సవాలకు క్రైస్తవ భక్తులు

## -విరామం లేని విధులతో జ్యోతిర్మయి యానిమేటర్లు




ఖమ్మం, ఫిబ్రవరి 28: రోమన్ కాథలిక్ మిషన్ ఖమ్మం పీఠం ఆర్సిఎం బిషప్ డిడి డాక్టర్ సగిలి ప్రకాష్ ఆదేశాల మేరకు, కరుణగిరి పుణ్యక్షేత్ర డైరెక్టర్లు రెవరెండ్ ఫాదర్స్ జ్వానేస్ ఖమ్మం జిల్లా జ్యోతిర్మయి డైరెక్టర్, ఫాదర్ కాకమాను రాజు సారధ్యంలో జరిగే కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవంలో విచారణలోని జ్యోతిర్మయి యానిమేటర్లు విరామం లేని విధులు నిర్వహించడం గర్వకారణమని కొనియాడారు. ఉమ్మడి రాష్ట్రాలు, జిల్లాలు, మండలాలు, ఆయా గ్రామాల వ్యాప్తంగా కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్రా మహోత్సవాలకు క్రైస్తవ భక్తులు, విశ్వాసులు, జనసందోహంతో తరలిరావడంతో, బైపాస్ రోడ్డు కరుణగిరి వద్ద ట్రాఫిక్ నిబంధనలతో వాహనాలను, నిర్దేశించిన పలు మార్గాలకు తరలించడం, భక్తులను సక్రమంగా దివ్యబలి పూజాపీఠం ప్రాంతానికి వెళ్లేందుకు సరైనా మార్గాలకు పంపడం, పూజకార్యక్రమాలకు ఆటంకం లేని విధులను నిర్వహించడం గర్వకారణమని జ్యోతిర్మయి డైరెక్టర్ ఫాదర్ కాకమాను రాజు అభినందించారు.

ఫిబ్రవరి 27 నుండి మార్చి 02 వరకు ఖమ్మంలోని కరుణగిరి పుణ్యక్షేత్ర యాత్ర మహోత్సవ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ప్రముఖ దైవ సందేశకులు, ఆధ్యాత్మిక గురువు, స్వస్థత వరాలు కలిగిన, అనుభవజ్ఞులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఏలూరు డివైన్ వర్డ్ రిట్రీట్ సెంటర్ ఫాదర్ బెన్నీ ప్రసంగంతో పాటుగా విశ్రాంత బిషప్ పాల్ మైపన్ బిషప్ తండ్రి దివ్యబలి పూజను సమర్పిస్తారని తెలిపారు. 4 రోజులుగా ముగింపు పూజల్లో క్రైస్తవ భక్తులు, విశ్వాసులు, భక్తిశ్రద్ధలతో భారీఎత్తున ఉజ్జివ మహోత్సవంలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్యోతిర్మయి కోఆర్డినేటర్ శౌరి, యానిమేటర్లు సుందర్రావు, ప్రసాద్, యేసురాజు, చిన్నప్ప, పాస్కాలి, శాంతయ్య, మోహన్రావు, బాబు రావు, దేవానందం, బాలస్వామి,యోహాను, ఆంధ్రప్ప,ఆళ్లపల్లి విచారణ జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, బ్రదర్స్, సిస్టర్స్, గురువులు తదితరులు పాల్గొన్నారు.

# విజయనగరం జిల్లా నీటి కష్టాలు తీరుస్తున్నాం

విజయనగరం, ఫిబ్రవరి 28: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయనగరం జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన సీఎం, జిల్లాలో దశాబ్దాలుగా కొనసాగుతున్న నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తున్నామని తెలిపారు.

విజయనగరం జిల్లాలో తాగునీరు, సాగునీటి సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని సీఎం పేర్కొన్నారు. "విజయనగరం జిల్లా నీటి కష్టాలు తీరుస్తున్నాం. ప్రతి గ్రామానికి తాగునీరు, ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే మా లక్ష్యం" అని స్పష్టం చేశారు.

రైతుల సంక్షేమంపై ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొంటూ, "అన్నదాత సుఖీభవ ఇస్తామని హామీ ఇచ్చాం. ఆ మాట నిలబెట్టుకున్నాం. రైతు బలపడితేనే రాష్ట్రం బలపడుతుంది" అని అన్నారు. వ్యవసాయ రంగానికి ఆధునిక సాంకేతికతను అందించి రైతు ఆదాయాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

విద్యా రంగంపై మాట్లాడుతూ, గడిచిన ఐదేళ్లలో ఒక్క టీచర్ పోస్టును కూడా భర్తీ చేయలేదని విమర్శించారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, ఖాళీ పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు ప్రారంభించినట్లు తెలిపారు. "విద్యా వ్యవస్థ బలంగా ఉంటేనే భవిష్యత్తు బలంగా ఉంటుంది" అని సీఎం వ్యాఖ్యానించారు.

ఆర్థిక అసమానతలు పెరుగుతున్న పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసిన సీఎం, సమాజంలో ధనిక–పేద మధ్య వ్యత్యాసాలు ఎక్కువ కావడం మంచిది కాదన్నారు. సమతుల అభివృద్ధి, సమగ్ర సంక్షేమమవే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

సభ అనంతరం సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. భారీ సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు సభకు హాజరయ్యారు. జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని సీఎం మరోసారి హామీ ఇచ్చారు.

# గర్భాశయ ముఖద్వార కేన్సర్ నివారణకు ఉద్దేశించిన హెచ్‌పీవీ టీకామందును దేశవ్యాప్తంగా 14 ఏళ్ల బాలికలకు ఇప్పించే కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రధాని

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 28:ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 2026 ఫిబ్రవరి 28న రాజస్థాన్‌లోని అజ్మేర్‌లో పర్యటిస్తారు. రూ.16,680 కోట్లకు పైగా ఖర్చుతో అమలు చేసే అనేక అభివృద్ధి ప్రాజెక్టులకు ఉదయం సుమారు 11:30 గంటల వేళలో ప్రధాని శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేయనున్నారు. ఈ సందర్భంగా ఒక జనసభను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తారు. ఈ ప్రాజెక్టులు పట్టణాభివృద్ధి, తాగునీటి సరఫరా, రోడ్లు, సాగునీరు, ఇంధనం, పారిశ్రామిక మౌలిక సదుపాయాలు సహా కీలక రంగాలకు చెందినవి.

నివారణపై ప్రధానంగా దృష్టి సారించే, ఆరోగ్య సంరక్షణను పటిష్ఠపరిచే, మహిళల సంక్షేమాన్ని ప్రోత్సహించే లక్ష్యాలతో 14 ఏళ్ల వయస్సు బాలికలకు హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) టీకా మందును ఇప్పించడానికి ఉద్దేశించిన జాతీయ ప్రచార ఉద్యమాన్ని ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. గర్భాశయ ద్వార కేన్సరును అడ్డుకోవడం ఈ కార్యక్రమం ధ్యేయం. ఇది మహిళల్లో కేన్సర్ సంబంధిత రుగ్మత తలెత్తడానికి ప్రధాన కారణాల్లో గర్భాశయ ద్వార కేన్సరు ఒకటిగా ఉంది. దేశవ్యాప్తంగా బాలికలు, మహిళల ఆరోగ్యాన్ని దీర్ఘకాల ప్రాతిపదికన పరిరక్షించడంలో ఈ టీకాను ఇప్పించే కార్యక్రమం ఒక మేలుమలుపును సూచిస్తుంది.

రోడ్డు సంధానానికి భారీ ఊతాన్ని అందిస్తూ, అనేక జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభిస్తారు. వాటిలో బాందీకుయీ నుంచి జైపూర్ వరకు 4 దోవల గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే, అమృత్‌సర్–జాంనగర్ ఎకనామిక్ కారిడార్, ఢిల్లీ–వడోదరా ఏక్సెస్ కంట్రోల్డ్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వేకు చెందిన ప్యాకేజ్ 14 సెక్షన్‌లోని 8 దోవల క్యారేజ్‌వేతో పాటు ఇతర ప్రాజెక్టులు కలిసి ఉన్నాయి. జోధ్‌పూర్ సిటీలో 4 లైన్ల ఎలివేటెడ్ రోడ్డుతో పాటు బారాన్ జిల్లాలో మాలబ్మోరీ–మంగరోల్–బారాన్ స్టేట్ హైవే తదితర ప్రాజెక్టులకు కూడా ప్రధాని శంకుస్థాపన చేస్తారు.

అందరికీ సురక్షిత, స్వచ్ఛ తాగునీటిని అందించాలన్న ప్రభుత్వ నిబద్ధతకు అనుగుణంగా, నోనెరా ప్రధాన తాగునీటి ప్రాజెక్టుకు చెందిన నాలుగు ప్యాకేజీలతో పాటు పర్‌వాన్ అకావాద్ ప్రధాన తాగునీటి ప్రాజెక్టుకు చెందిన అయిదు ప్యాకేజీలకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేయనున్నారు.

ప్రధానమంత్రి రాజస్థాన్‌లోని పునరుత్పాదక ఇంధన మండలాల (ఆర్‌ఈజడ్) నుంచి విద్యుత్తు తరలింపునకు సంబంధించిన ట్రాన్స్‌మిషన్ సిస్టమ్స్‌ను ప్రారంభిస్తారు. ఇవి రాజస్థాన్‌లో పునరుత్పాదక ఇంధన సంబంధిత మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికీ, ఉత్పాదన కేంద్రాల నుంచి నిరంతరాయ సరఫరాకు మార్గాన్ని సుగమం చేయడానికీ తోడ్పడతాయి. 220 కేవీ సామర్థ్యాన్ని కలిగివుండే అయిదు గ్రిడ్ సబ్‌స్టేషన్లతో పాటు 400 కేవీ సామర్థ్యం కలిగివుండే రెండు గ్రిడ్ సబ్‌స్టేషన్లు సహా సంబంధిత ట్రాన్స్‌మిషన్ లైన్లకు కూడా ఆయన శంకుస్థాపన చేస్తారు.

ఉపాధి అవకాశాల కల్పన, యువత సాధికారిత కల్పన పట్ల ప్రధానమంత్రి తన నిబద్ధతను మరింత ముందుకు తీసుకుపోతూ, రాజస్థాన్‌లో వివిధ ప్రభుత్వ విభాగాలు, సంస్థల్లో కొత్తగా నియామక ప్రక్రియ పూర్తి అయిన 21,800 కన్నా ఎక్కువ మంది యువతీ యువకులకు నియామక పత్రాలను అందజేయనున్నారు.

# విద్యార్థులు సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలి..




చిట్యాల, ఫిబ్రవరి 28: విద్యార్థులు చిన్నతనం నుండే సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని చిట్యాల తహసిల్దార్ ఇమా ఈ బాబా కోరారు. శనివారం మండల కేంద్రంలోని కాకతీయ హైస్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల తహసిల్దార్ ఇమామ్ బాబా, చిట్యాల సర్పంచి తవటం లక్ష్మి, ఉప సర్పంచ్ బుర్ర వెంకటేష్ గౌడ్ లు పాల్గొన్నారు.

అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నతనం నుండే చదువుతోపాటు సైన్స్ పైన అవగాహన కలిగి ఉండాలని మూఢనమ్మకాలు నమ్మవద్దని మిస్సైల్ మేన్ ఆఫ్ ఇండియా ఏపీజే అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకుని కలలు కనీ వాటిని సహకారం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మైదనీ శ్రావ్య శ్రీకాంత్ , పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్, పాఠశాల పేరెంట్స్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడంలో భారతీయ యువత ముందంజలో ఉన్నారు: లోక్ సభ స్పీకర్

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 28:పరస్పర అనుసంధానంతో వేగంగా మారుతున్న ప్రపంచంలో సవాళ్లను పరిష్కరించడంలో భారతీయ యువత ముందంజలో ఉందని లోక్‌సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లా నేడు పేర్కొన్నారు. ప్రస్తుత కాలం అభివృద్ధి చెందుతున్న భారత్‌కు భవిష్యత్తులో మార్పును తీసుకొచ్చే కీలక దశను సూచిస్తుందని అన్నారు. ఆలోచనాత్మక దృక్పథం, వినూత్న ఆలోచనలు, పరిశోధన సామర్థ్యాలు కలిగిన నేటి విద్యార్థులు దేశాన్ని కొత్త దిశల వైపు నడిపించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన తెలిపారు.

మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఉన్న శ్రీ వైష్ణవ్ విద్యాపీఠ్ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ శ్రీ బిర్లా ఈ వ్యాఖ్యలు చేశారు. దేశ గొప్ప బలం యువతలో ఉందని, వారి విశ్వాసం, సరికొత్త దృక్పథాలు, ఆవిష్కరణల స్ఫూర్తి దేశ పురోగతిని నడిపించే శక్తిమంతమైన శక్తులని అన్నారు. జ్ఞానాన్ని సముపార్జించడం, ఆచరణాత్మక శిక్షణ పొందడం, ఆవిష్కరణలను అలవర్చుకోవడం, సాంకేతికతపై పట్టు సాధించడం అనేవి విద్యార్థుల ప్రయాణంలో ముఖ్యమైన అంశాలని సూచించారు.

సాంకేతికత, ఆవిష్కరణల ద్వారా అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించే నాయకత్వాన్ని ఈ విశ్వవిద్యాలయం పెంపొందించడం గర్వకారణమని లోక్ సభ స్పీకర్ అభినందించారు. భారతీయ విద్యార్థులకు, యువతకు ప్రపంచవ్యాప్తంగా ఉద్భవిస్తున్న సమస్యలకు పరిష్కారాలను కనుగొనే సామర్థ్యం ఉందని, అయితే అందుకు కఠోర శ్రమ, నిరంతర అభ్యాసం అవసరమని స్పష్టం చేశారు. పట్టభద్రులైన విద్యార్థులు దేశ నిర్మాణానికి అంకితం కావాలని.. నూతన విశ్వాసం, దృఢ సంకల్పం, ఉన్నతమైన కలలతో వికసిత్ భారత్ దార్శనికతను సాకారం చేయడా నికి కృషి చేయాలని శ్రీ బిర్లా పిలుపునిచ్చారు.

శ్రీ ఓం బిర్లా తన విదేశీ పర్యటనలను గుర్తుచేసుకుంటూ.. అనేక దేశాలు భారత్ వైపు ముఖ్యంగా ఇక్కడి యువత వైపు గొప్ప అంచనాలతో చూస్తున్నాయని పేర్కొన్నారు. అనేక దేశాల్లో యువత జనాభా తగ్గుముఖం పడుతుంటే భారత్‌లో యువత, పెరుగుతున్న వారి సామర్థ్యాలు అపారమైన అవకాశాలను అందిస్తున్నాయని తెలిపారు. భారతీయ యువత ఇప్పటికే అంకుర సంస్థలు, ఆవిష్కరణలు, పరిశోధనల ద్వారా జాతీయ, అంతర్జాతీయ సవాళ్లను పరిష్కరించడం ప్రారంభించారని ఆయన ప్రశంసించారు. వారి కృషి దేశ సామర్థ్యం, భవిష్యత్తు నాయకత్వంపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందని అన్నారు. విద్యార్థులు తమ విద్యా ప్రయాణంలో పొందిన జ్ఞానం, అనుభవంతో అంతిమంగా దేశానికి సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. విలువలు, సంస్కృతి, సామాజిక నిబద్ధతతో ప్రతి విద్యార్థి నవ భారత నిర్మాణానికి, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు.

శ్రీ వైష్ణవ్ విద్యాపీఠ్ విశ్వవిద్యాలయం శతాబ్ద కాలంగా భారతీయ సంస్కృతిని, విలువలను కాపాడటంలో చేస్తున్న కృషిని శ్రీ బిర్లా కొనియాడారు. సాంస్కృతిక వారసత్వం, నైతిక సూత్రాలు, తాత్విక చింతనను కాపాడుతూనే, రాబోయే తరాలను భవిష్యత్తు అభివృద్ధికి సిద్ధం చేయడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని అన్నారు. చరిత్రలో ఇండోర్, మధ్యప్రదేశ్ ప్రజలు దేశం, సమాజ శ్రేయస్సు కోసం తమవంతు చిన్న చిన్న సహకారాలను అందిస్తూ వచ్చారని, ఈ సామూహిక స్ఫూర్తి దేశ సాంస్కృతిక బలాన్ని చాటుతోందని ఆయన పేర్కొన్నారు. శతాబ్దాల విదేశీ పాలనలో మొఘలులు, బ్రిటిష్ వారి హయాంలో భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయాలను, విలువలను బలహీనపరిచే ప్రయత్నాలు జరిగినప్పటికీ, ఇండోర్‌లో భారతీయ సంస్కృతి సారాంశం సజీవంగా నిలిచిందని ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్ర మంలో ఇండోర్ పార్లమెంటు సభ్యులు శ్రీ శంకర్ లాల్వానీ, మధ్యప్రదేశ్ మంత్రి శ్రీ తులసీరామ్ సిలావత్ పాల్గొన్నారు.

# చిన్నారులు వంద శాతం హాజరయ్యేలా చర్యలు చేపట్టాలి

కొమరం అసిఫాబాద్ , ఫిబ్రవరి 28:అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు వంద శాతం హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని సీడీపీఓ ఇందిరా అన్నారు. కొమరం అసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యు) మండల కేంద్రంలో అన్ని గ్రామాల అంగన్‌వాడీ టీచర్లకు నెలవారి సమావేశం నిర్వహిం చారు. సమావేశానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ ఇందిరా పాల్గొని మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లలు వంద శాతం హాజరు ఉండాలన్నారు.

ఫుడ్ స్టాక్, గుడ్లు ఎక్స్ పైరీ తేదీలు తప్పని సరిగా చెక్ చేసుకొన్న తర్వాత బయోమెట్రిక్ వేసి ఫుడ్ స్టాక్ తీసుకోవాలన్నారు. గుడ్లు సరఫరా అయిన 10 రోజుల్లోగా ఉపయోగించాలని ఆదేశించారు. అదేవిధంగా వేసవి కాలంలోతీసుకోవాల్సిన జాగ్రత్తలు తప్పని సరిగా పాటించాలన్నారు.పిల్లలకు ఆటపాటలతో పాటు సృజనాత్మక పెంపొందించే విధంగా విద్యాబోధన అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సోంబాయి, అంగనవాడి టీచర్ చంద్రకళ, జాదవ్ దేవిక, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఏఐ, లింగ సాధికారతపై కేస్‌బుక్ ప్రారంభం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 28:ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో ఫిబ్రవరి 17న ఏఐ, లింగ సాధికారతపై కేస్‌బుక్‌ను అధికారికంగా ప్రారంభించారు. సమ్మిళిత, విలువలతో కూడిన కృత్రిమ మేధ అభివృద్ధికి భారత్ కట్టుబడి ఉందని ఈ కీలక ఘట్టం తెలియజేస్తుంది.

మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎంవో డబ్ల్యూసీడీ) సహకారంతో ఎంఈఐటీవై ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ (ఎంఈఐటీవై) ద్వారా భారత ప్రభుత్వం అభివృద్ధి చేసిన ఇండియా ఏఐ మిషన్, యూఎన్ మహిళా విభాగం భాగస్వామ్యంతో ఈ కేస్‌బుక్‌ను రూపొందించారు. లింగ సమానత్వం, మహిళా సాధికారతపై సానుకూల ప్రభావాన్ని చూపే, గ్లోబల్ సౌత్ దేశాల నుంచి సేకరించిన 23 వాస్తవ ప్రపంచ ఏఐ పరిష్కారాల సమాహారమే ఈ ప్రచురణ.

ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతికత మంత్రిత్వ శాఖ (ఎంఈఐటీవై) కార్యదర్శి శ్రీ ఎస్.కృష్ణన్, మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎం డబ్ల్యూసీడీ) కార్యదర్శి శ్రీ అనిల్ మాలిక్, యూఎన్ ఉమెన్ ఆసియా పసిఫిక్ రీజినల్ డైరెక్టర్ శ్రీమతి క్రిస్టీన్ అరబ్ కలిసి ఈ ప్రచురణను విడుదల చేశారు.

### సమ్మిట్‌లో అంతర్జాతీయ గుర్తింపు

ఫిబ్రవరి 20, 2026న యూఎన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో జరిగిన జన్‌ఏఐ ఎక్స్‌పోను ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ సందర్శించటంతో ఈ కేస్‌బుక్‌కు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. పర్యటనలో భాగంగా విస్టెమ్ ప్రాజెక్టులో పాల్గొంటున్న గ్రామీణ యువతులతో సెక్రటరీ జనరల్ మాట్లాడారు. మధ్యప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర ప్రభుత్వాలు, ద యూరోపియన్ యూనియన్, మైక్రాన్, నోకియా, హెడ్ హెల్డ్ హై ఫౌండేషన్‌తో కలిసి యూఎన్ మహిళా విభాగం ఈ ప్రాజెక్టును అమలు చేస్తుంది.

నైపుణ్యాలను పెంపొందించుకోవటానికి, నేర్చుకునే అవకాశాలను విస్తరించేందుకు, సరికొత్త ఉపాధి అవకాశాలను అన్వేషించటానికి ఏఐని ఉపయోగించే తీరుని యువతులు వివరించారు. భవిష్యత్ సాంకేతిక నాయకులుగా వారు ఎదిగేందుకు ఆచరణాత్మక మార్గాలను ఇది ప్రతిబింబిస్తుంది. సెక్రటరీ జనరల్ పర్యటన సందర్భంగా కేస్‌బుక్ ప్రతిని యూఎన్ మహిళా విభాగ దేశ తాత్కాలిక ప్రతినిధి కాంతా సింగ్ అందించారు. ఈ కార్యక్రమంలో అండర్ సెక్రటరీ జనరల్, సాంకేతిక రంగ ప్రత్యేక సెక్రటరీ జనరల్ అమన్‌దీప్ సింగ్ గిల్ పాల్గొన్నారు.

### లింగ వివక్ష లేని ఏఐ ఆవిష్కరణల ప్రదర్శన

50కి పైగా దేశాల నుంచి అందిన 233 ప్రతిపాదనలను వివిధ దశల్లో పరిశీలించిన తర్వాత ఎంపిక చేసిన అత్యుత్తమ ఏఐ పరిష్కారాలను ఈ కేస్‌బుక్ ప్రదర్శిస్తుంది. ఎంఈఐటీవై, ఎంఓడబ్ల్యూసీడీ, యూఎన్ మహిళా విభాగం సంస్థల సీనియర్ అధికారులతో స్వతంత్ర మూల్యాంకన కమిటీ ఏర్పాటైంది. వాస్తవ ప్రపంచంలో ఏఐ వినియోగం, మహిళలపై ప్రభావం, సాక్ష్యాలతో కూడిన ఫలితాల ఆధారంగా ఈ ప్రతిపాదనలను కమిటీ అంచనా వేసింది.

విధాన రూపకర్తలు, టెక్నాలజీ డెవలపర్లు, పరిశోధకులు, అభ్యాసకులకు ఈ కేస్‌బుక్ సమగ్ర విజ్ఞాన వనరుగా పనిచేస్తుంది. భారత్, గ్లోబల్ సౌత్‌లోని మహిళలు, బాలికలకు సంబంధించి వైవిధ్యమైన వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఏఐ వ్యవస్థలు నైతికంగా, సమ్మిళితంగా ఉండే ఆచరణాత్మక మార్గాలను సూచిస్తుంది.

భారతదేశ ప్రజాస్వామ్య యుతమైన ఏఐ వ్యాప్తి దార్శనికతకు ఈ ప్రచురణ అనుగుణంగా ఉంటుంది. ఇండియాఏఐ మిషన్ ఏడు చక్రాల (వర్కింగ్ గ్రూపులు) వ్యాప్తంగా లింగ వివక్ష లేకుండా సూత్రాలను పొందుపరచటంలో ప్రభుత్వ నిబద్ధతకు మద్దతిస్తుంది.

బాధ్యతాయుతమైన, సమ్మిళిత, ప్రభావవంతమైన కృత్రిమ మేధను ముందుకు తీసుకెళ్లటానికి ప్రపంచ నాయకులు, విధాన రూపకర్తలు, ఆవిష్కర్తలు, పౌరులకు ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026 (16-20 ఫిబ్రవరి 2026) వేదికైంది. డిజిటల్ ప్రజా మౌలిక సదుపాయాల్లో భారతదేశ నాయకత్వాన్ని ఈ సమ్మిట్ బలోపేతం చేసింది. అంతర్జాతీయ పాలనా వ్యవస్థ రూపకల్పనలో భారతదేశాన్ని సహ భాగస్వామిగా నిలబెట్టిం

# పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి : సర్పంచ్ శ్యామల

వరంగల్, ఫిబ్రవరి 28: పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కట్టంగూర్ సర్పంచ్ ముక్కామల శ్యామలా శేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో శనివారం రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రక్షణ కల్పించే చట్టాలున్నాయని, వాటి గురించి అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమన్నారు. బాల్య వివాహాలు సమాజానికి ముప్పని, చిన్నారుల భవిష్యత్ ను నాశనం చేసే దురాచారాన్ని పూర్తిగా నిర్మూలించాలన్నారు. పౌర హక్కులకు భంగం కలిగించడం నేరమని ప్రతి ఒక్కరు ఇతరుల హక్కులలో జోక్యం చేసుకోవద్దన్నారు. కాలనీలో తాగునీరు. రహదారులు, విద్యుత్ సంక్షేమ పథకాల అమలు వంటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ కార్యాలయ జూనియర్ సహాయకులు భాగ్యలక్ష్మి, జీపీఓ అల్లావుద్దీన్, వార్డు సభ్యులు మైనం ఉమా అంబేద్కర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ బాలుర డిగ్రీ కళాశాలలో ఆకట్టుకున్న వేడుకలు

కరీంనగర్, ఫిబ్రవరి 28:కరీంనగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర డిగ్రీ కళాశాలలో జాతీయ సైన్స్- దినోత్సవ వేడుకలు ఆకట్టుకున్నాయి. ఇందులో భాగంగా, సైన్స్- ప్రాముఖ్యతను, విద్యార్థులలో పరిశోధన స్ఫూర్తిని పెంపొందించడానికి కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిద్దిపేట ఆటానమస్ డిగ్రీ, పీజీ కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సీహెచ్ మధుసూదన్ హాజరై నిత్యజీవితంలో సైన్స్? ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. తదుపరి సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్స్- ఎగ్జిబిట్స్- నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కే భవాని, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే అనుష, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంజీయూ రిజిస్ట్రార్‌కు విద్యార్థి సంఘాల నాయకుల సన్మానం

నల్గొండ, ఫిబ్రవరి 28:నల్లగొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ కొప్పుల అంజిరెడ్డిని శనివారం యూనివర్సిటీ వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా రిజిస్ట్రార్‌కు పూలబొకెలు అందజేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్వేరో స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అనుముల సురేశ్ స్వేరో, ఎంఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షుడు మాచర్ల సుధీర్ మాదిగ, పీడీఎస్‌యూ యూనివర్సిటీ అధ్యక్షుడు హర్ష, వర్సిటీ బీఆర్ఎస్వీ అధ్యక్షుడు వాడపల్లి నవీన్, టీఆర్వీఎస్ అధ్యక్షుడు పాక రవి, డీఎస్‌యూ అధ్యక్షుడు నిర్సనమెట్ల సుధీర్ మహారాజ్, నాయకులు సతీశ్, శివ, నరసింహ పాల్గొన్నారు.

# ‘వికసిత భారత్ దిశగా సాంకేతిక సంస్కరణలు, ఆర్థిక సహకారం’పై బడ్జెట్ అనంతర వెబినార్‌లో ప్రసంగించిన ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 28:‘ వికసిత భారత్ దిశగా సాంకేతిక సంస్కరణలు, ఆర్థిక సహకారం’ అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ నిర్వహించిన 2026–27 సిరీస్ మొదటి బడ్జెట్ అనంతర వెబినార్‌లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు ప్రసంగించారు. దేశ బడ్జెట్ అంటే స్వల్పకాలిక వాణిజ్య పత్రం కాదని, అది విధానపరమైన ప్రణాళిక అని స్పష్టం చేసిన శ్రీ మోదీ.. 2047 నాటికి అభివృద్ధి చెందిన భారత్‌ను సాకారం చేసుకునే దిశగా సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మౌలిక సదుపాయాల విస్తరణ, రుణ లభ్యతను సులభతరం చేయడం, వాణిజ్య సౌలభ్యాన్ని మెరుగుపరచడం, పాలనలో మెరుగైన పారదర్శకత వంటి దృఢమైన ప్రామాణిక అంశాలే బడ్జెటు ప్రభావవంతంగా ఉండేలా నిర్దేశిస్తాయని.. సరికొత్త అవకాశాలను అందిస్తూ ఈ అంశాలే ప్రజా జీవనాన్ని సులభతరం చేస్తాయని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. ‘‘ఈ అంశాలపై బడ్జెటులో తీసుకున్న నిర్ణయాలతో ఆర్థిక వ్యవస్థకు శాశ్వత బలాన్ని స్తాయి’’ అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు.

దేశ నిర్మాణం నిరంతర ప్రక్రియ కాబట్టి, ఏ బడ్జెటునూ దానికదే ప్రత్యేకంగా భావించవద్దని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ‘‘ఒక విస్తృత లక్ష్యం దిశగా సాగే ప్రయాణంలో ప్రతి బడ్జెటూ ఒక మైలురాయి వంటిది. 2047 నాటికి వికసిత్ భారత్‌ను సాకారం చేసుకోవడమే ఆ మహత్తర లక్ష్యం. అందుకే ప్రతి సంస్కరణను, ప్రతి కేటాయింపును, ప్రతి మార్పును ఈ సుదీర్ఘ ప్రయాణంలో అంతర్భాగంగానే చూడాలి’’ అని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు.

ఈ వార్షిక బడ్జెట్ అనంతర వెబినార్‌లు ఎంతో ముఖ్యమైనవని ప్రధానమంత్రి చెప్పారు. ఆలోచనలను పంచుకోవడానికి మాత్రమే పరిమితం కాకుండా, ప్రభావవంతమైన మేధోమథనంగా ఈ సమావేశాలు నిలుస్తాయని శ్రీ మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. ‘‘భాగస్వాముల అనుభవమూ, ఆచరణాత్మక సవాళ్ల ఆధారంగా వారు చేసే సూచనలూ ఆర్థిక వ్యూహాలకు మరింతగా పదును పెట్టడంలో, సమస్యలకు పరిష్కార మార్గాలను కనుగొనడంలో నిశ్చయంగా దోహదం చేస్తాయి’’ అని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. ఈ రంగంలో నిపుణులు, విద్యావేత్తలు, విశ్లేషకులు, విధాన నిర్ణేతలు అందరూ కలిసి సమాలోచనలు చేస్తేనే ప్రభుత్వ పథకాల అమలు మెరుగు పడుతుందని, ఆశించిన ఫలితా లు మరింత కచ్చితంగా వస్తాయని అన్నారు. ఈ వెబినార్ల ప్రధాన లక్ష్యం అదేనని ఆయన స్పష్టం చేశారు.

21వ శతాబ్దంలో నాలుగో వంతు కాలం గడిచిపోయిందని, పదవుల్లోనూ కీలక స్థానాల్లోనూ ఉన్నవారి జీవితాల్లో ఇది చాలా కీలకమైన కాలమని ప్రధాన మంత్రి గమనించారు. అభివృద్ధి ప్రయాణంలో దేశం నేడు అత్యంత కీలక దశలో ఉందని, ఆర్థిక వ్యవస్థ వేగంగా పురోగమిస్తోందని ఆయన పేర్కొన్నారు. సంక్షోభాలను అధిగమించి తిరిగి పుంజుకొనే శక్తిని గత దశాబ్ద కాలంగా భారత్ కూడగట్టుకొందన్నారు. ఈ పురోగతి ఏదో అనుకోకుండా జరిగిపోయింది కాదని, గట్టి నమ్మకంతో చేపట్టిన సంస్కరణల ఫలితమేనని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. ‘‘ప్రభుత్వం ప్రక్రియలను సరళతరం చేసింది. జీవన సౌలభ్యాన్ని పెంచింది. పాలనలో సాంకేతికత ప్రాతిపదికను మరింతగా విస్తరించింది. అలాగే సంస్థాగత బలోపేతానికి కృషి చేశాం. నేటికీ దేశం సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌లో దూసుకుపోతోంది’’ అని శ్రీ మోదీ వివరించారు.

భారతదేశ ప్రస్తుత అభివృద్ధి దశలో.. విధానపరమైన సంకల్పం ఎంత ముఖ్యమైనదో, ఆ వధకాలను క్షేత్రస్థాయిలో అద్భుతంగా అమలు చేయడం కూడా అంతే ఆవశ్యకమని అంతే అవసరమని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. ‘‘కేవలం ప్రకటనల ఆధారంగానే మాత్రమే సంస్కరణలను అంచనా వేయొద్దు.. క్షేత్రస్థాయిలో అవి ఏ మేరకు ప్రభావాన్ని చూపాయన్నదే విశ్లేషణకు ప్రాతిపదిక’’ అని శ్రీ మోదీ స్పష్టం చేశారు. కృత్రిమ మేధ, బ్లాక్‌చైన్, డేటా అనలిటిక్స్ వంటి సాంకేతికతలను అనుసంధానించడం ద్వారా ప్రభుత్వ సేవలను అందించడంలో జవాబుదారీతనాన్ని, వేగాన్ని, పారదర్శకతను పెంచాలని ఆయన కోరారు. అలాగే, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థల ద్వారా ఈ పథకాల అమలును నిరంతరం పర్యవేక్షించాలని ఆయన స్పష్టంగా సూచించారు.

దీర్ఘకాలంలో లాభదా యకమైన మౌలిక సదుపాయాల నిర్మాణానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధానమంత్రి పునరుద్ఘాటించారు. ప్రభుత్వ మూలధన వ్యయం గణనీయంగా పెరగడాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ‘‘మూలధన కేటాయింపులు గత 11 ఏళ్లలో దాదాపు రూ. 2 లక్షల కోట్ల నుంచి ప్రస్తుత బడ్జెటులో రూ. 12 లక్షల కోట్లకు పెరిగాయి. మౌలిక సదుపాయాలు, ఆవిష్కరణల్లో భాగస్వామ్యాన్ని పెంచుకునేలా.. ఈ భారీ పెట్టుబడి ప్రైవేటు రంగానికి స్పష్టమైన సంకేతంగా నిలుస్తుంది’’ అని శ్రీ మోదీ పునరుద్ఘాటించారు.

పరిశ్రమలూ, ఆర్థిక సంస్థలూ నవోత్తేజంతో ముందుకు రావాలని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. మౌలిక సదుపాయాల కల్పనలో మరింతగా భాగస్వామ్యం వహించాలనీ, నిధుల సేకరణ పద్ధతుల్లో మరిన్ని ఆవిష్కరణలు చేయాలనీ, అభివృద్ధి చెందుతున్న రంగాల్లో సహకారాన్ని బలోపేతం చేసుకోవాలనీ పేర్కొన్నారు. అలాగే ప్రాజెక్టుల ఆమోద ప్రక్రియ, వాటి నాణ్యతను అంచనా వేసే విధానాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. వ్యయానికి తగిన ప్రయోజనాల విశ్లేషణ, భవిష్యత్ నిర్వహణ వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోవడం ద్వారా వృథాను, జాప్యాన్ని అరికట్టేందుకు అమిత ప్రాధాన్యం ఇవ్వాలని శ్రీ మోదీ స్పష్టం చేశారు.

వ్యవస్థాగత ఆర్థిక ఏర్పాట్లను ప్రస్తావిస్తూ.. విదేశీ పెట్టుబడుల విధానాన్ని ప్రభుత్వం మరింత సరళతరం చేస్తోందని ప్రధాన మంత్రి తెలిపారు. తద్వారా పరిణామాలను అంచనా వేయగలిగేలా, పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవస్థను పారదర్శకంగా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. బాండ్ మార్కెట్లను మరింత క్రియాశీలంగా మార్చడానికి.. బాండ్ల కొనుగోలు, అమ్మకాలను సరళీకృతం చేయడానికి తీసుకుంటున్న చర్యలను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. దీర్ఘకాలిక వృద్ధికి దోహదకారులుగా ఈ సంస్కరణలను పేర్కొన్నారు. ‘‘నిలకడతో కూడిన విధానాలు ఉండాలి. నగదు లభ్యతను పెంచాలి. సంకటకరమైన పరిస్థితులను ఎదుర్కొనేందుకు కొత్త ఆర్థిక సాధనాలను ప్రవేశపెట్టాలి. అప్పుడే అంతరాయం లేకుండా విదేశీ మూలధనాన్ని ఆకట్టుకోగలం’’ అని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు. ప్రపంచవ్యాపంగా అమలులో ఉన్న అత్యుత్తమ విధానాల నుంచి నేర్చుకోవాలని, తద్వారా దేశంలోని బాండ్ మార్కెటునూ, విదేశీ పెట్టుబడుల వ్యవస్థను బలోపేతం చేయాలని శ్రీ మోదీ కోరారు.

విదేశీ మూలధనాన్ని అంతరాయం లేకుండా ఆకర్షించడానికి, దీర్ఘకాలిక ఆర్థిక వనరులను మెరుగుపరచుకోవడానికి విదేశీ పెట్టుబడుల విధానాన్ని మరింత సరళతరం చేస్తున్నట్లు ప్రధాన మంత్రి ప్రకటించారు. బాండ్ మార్కెట్లను మరింత క్రియాశీలం చేయడం, బాండ్ వర్తక ప్రక్రియను సులభతరం చేయడం, వ్యయానికి తగిన ప్రయోజనాల సునిశిత విశ్లేషణ – భవిష్యత్ నిర్వహణ వ్యయాన్ని పరిగణించడం ద్వారా ప్రాజెక్టుల ఆమోద పద్ధతులను బలోపేతం చేయడం వంటి అంశాలు ఈ వ్యూహంలో భాగంగా ఉన్నాయి. ‘‘పరిణామాలను అంచనా వేయగలిగేలా, పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవస్థను తీర్చిదిద్దడంతోపాటు.. నష్టభయాన్ని సమర్థంగా నిర్వహించడం ఈ చర్యల లక్ష్యం’’ అని శ్రీ మోదీ వ్యాఖ్యానించారు.

విధానం ఏదైనా ఒక వ్యవస్థాగత ఏర్పాటును మాత్రమే చేయగలదని, భాగస్వాములందరి క్రియాశీల భాగస్వామ్యంపైనే దాని తుది విజయం ఆధారపడి ఉంటుందని ప్రధానమంత్రి స్పష్టం చేశారు. కొత్త పెట్టుబడులు, ఆవిష్కరణలతో పరిశ్రమలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అదే సమయంలో ఆచరణాత్మక పరిష్కారాలను సిద్ధం చేయడంలో, మార్కెటులో విశ్వాసాన్ని బలోపేతం చేయడంలో ఆర్థిక సంస్థలు, విశ్లేషకులు సహకరించాలని ఆయన కోరారు. ‘‘ప్రభుత్వం, పరిశ్రమ, వైజ్ఞానిక భాగస్వాములు కలిసి సాగితేనే.. విజయవంతమైన ఫలితాలుగా సంస్కరణలు సాకారమవుతాయి. ఈ సమష్టి కృషితోనే.. బడ్జెట్ ప్రకటనలు క్షేత్రస్థాయిలో స్పష్టమైన ఫలితాలనిస్తాయి’’ అని శ్రీ మోదీ స్పష్టం చేశారు.

ప్రభుత్వం, పరిశ్రమలు, ఆర్థిక సంస్థలు, విద్యావేత్తల మధ్య ఒక ఉమ్మడి లక్ష్యాన్ని నిర్దేశించేలా.. ‘సంస్కరణల భాగస్వామ్య ఒప్పందా’న్ని అభివృద్ధి చేయాలని ప్రధానమంత్రి సూచించారు. బడ్జెట్ అంశాలపై చర్చించడం మాత్రమే కాదు.. బడ్జెట్ ప్రకటనలు క్షేత్రస్థాయిలో ఎంత వేగంగా, ఎంత సులభంగా అమలవుతున్నాయన్నదే ఇకపై బడ్జెట్ అనంతర వెబినార్ల లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

ఆర్థిక సంస్థలు, మార్కెట్లు, పరిశ్రమలూ, నిపుణులు, ఆవిష్కర్తలందరూ ఈ బడ్జెట్ అందిస్తున్న సరికొత్త అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రధాన మంత్రి కోరారు. వారి క్రియాశీల భాగస్వామ్యం వల్ల పథకాల అమలు మెరుగుపడుతుందని, వారి అభిప్రాయాలు, సహకారం వల్ల ఉత్తమ ఫలితాలు లభిస్తాయని చెబుతూ.. ఈ అవకాశాలను అందిపుచ్చుకోవాలంటూ వారిని ప్రోత్సహించారు. అభివృద్ధి చెందిన భారతదేశమనే స్వప్నం వీలైనంత త్వరగా సాకారమయ్యేలా మన భవితను తీర్చిదిద్దుకునేందుకు.. సంస్కరణలు, వికాసం దిశగా సమష్టిగా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.

జరగబోయే చర్చలపై పూర్తి విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ.. ప్రక్రియల సరళీకరణపై ప్రధానంగా దృష్టి సారించాలని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. బడ్జెటుకు మెరుగులు దిద్దడం కోసం.. దానికి ముందుగానే సంప్రదింపులు జరుగుతాయని.. అయితే బడ్జెట్ అనంతర వెబినార్లు మాత్రం బడ్జెటు నిర్ణయాలను అత్యంత వేగంగా, సులభమైన మార్గాల ద్వారా క్షేత్రస్థాయికి చేర్చడమే లక్ష్యంగా రూపొందాయని ఆయన పునరుద్ఘాటించారు. సమష్టి ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకుని భాగస్వాములంతా చర్చిస్తే.. ఈ వెబ్‌నార్లు నిజంగా ఒక శక్తిమంతమైన ఆర్థిక వ్యవస్థకు బాటలు వేస్తాయని వ్యాఖ్యానిస్తూ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ తన ప్రసంగాన్ని ముగించారు.

## ఉత్తమ పద్ధతుల వ్యాప్తి, అనుసరణ కోసం ‘జిల్లాల సమగ్ర అభివృద్ధి’ ఇతివృత్తంగా ఈ రోజు జరిగిన జాతీయ సుపరిపాలన వెబినార్ సిరీస్ 2025-26 35వ వెబినార్

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 28:పరిపాలన సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం (డీఏఆర్‌పీజీ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్లు, ఇతర అధికారులతో వీడియో అనుసంధానం ద్వారా సమావేశాలు/ వెబినార్లు నిర్వహించాలని ప్రధాన మంత్రి ఆదేశించారు. ఇందులో భాగంగా గతంలో ప్రజా పరిపాలనలో అత్యుత్తమ పనితీరుతో పురస్కారాలు గెలుచుకున్న విజేతలను వారి అనుభవాలను మరింత వ్యాప్తి చేయడం, అనుసరించడం లక్ష్యంగా ప్రదర్శన ఇచ్చేందుకు ఆహ్వానించారు.

ప్రజా పరిపాలనలో అత్యుత్తమ పనితీరు పురస్కార పథకం కింద పురస్కారం గెలుచుకున్న నామినేషన్ల వ్యాప్తి, అనుసరణను ప్రోత్సహించడం కోసం ప్రధాన మంత్రి ఆదేశాల మేరకు ఏప్రిల్, 2022 నుంచి 35 జాతీయ సుపరిపాలన వెబినార్లను, ప్రతి నెలా ఒక వెబినార్‌ను డీఏఆర్‌పీజీ నిర్వహించింది. ప్రతి వెబినార్‌లో సంబంధిత విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వాలు, జిల్లా కలెక్టర్లు, రాష్ట్ర పరిపాలనా శిక్షణా సంస్థలు, కేంద్ర శిక్షణా సంస్థల నుంచి దాదాపు 1000 మంది అధికారులు హాజరవుతారు.

# డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు కీలకం : ఎస్పీ నరసింహ

## -సూర్యాపేటలో 500 మందికి పైగా డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షలు




సూర్యాపేట, ఫిబ్రవరి 28: డ్రైవింగ్ వృత్తిలో కంటి చూపు చాలా కీలకమైనదని, డ్రైవర్ కంటి చూపు బాగా ఉంటేనే వాహనాన్ని సమర్థవంతంగా నడపగలుగుతాడని సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ అన్నారు. అరైవ్ అలైవ్ రెండో విడత అవగాహన కార్యక్రమంలో భాగంగా వివిధ రకాల వాహన డ్రైవర్లకు శనివారం సూర్యాపేట పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక రవి మహల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. చాలా కష్టతరమైన డ్రైవర్ వృత్తిని ఎంచుకుని ఆరోగ్యాలను లెక్క చేయకుండా డ్రైవర్లు నిర్విరామంగా కష్టపడుతున్నారన్నారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, క్రమం తప్పకుండా కంటి వైద్య పరీక్షలు నిర్వహించుకుని తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

కంటి చూపు స్పష్టంగా ఉంటే ట్రాఫిక్ సిగ్నల్స్, రహదారి సూచనలు సరిగ్గా గుర్తించి సురక్షితంగా వాహనాలు నడపగలరని తెలిపారు. చాలా మంది డ్రైవర్లు కంటి చూపును అశ్రద్ధ చేస్తున్నారనే ఉద్దేశంతో స్థానిక లయన్స్ క్లబ్ డాక్టర్లు, గ్లోబల్ కంటి హాస్పటల్ డాక్టర్ల సహకారంతో కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. రోడ్డు భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర అత్యంత కీలకమన్నారు. ప్రతి వాహనదారుడు డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయాలన్నారు. జిల్లాలో 2024లో 278 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించగా 2025లో జిల్లా పోలీస్ శాఖ తీసుకున్న పటిష్ట చర్యల వల్ల రోడ్డు ప్రమాద మరణాలు 58కి తగ్గించగలిగామన్నారు. ఈ సందర్భంగా డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన, పాటించాల్సిన నియమాలపై సమగ్రంగా వివరించారు. ఈ శిబిరం ద్వారా 500 మందికి పైగా డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దోసపాటి గోపాల్, కార్యదర్శి రాజేంద్ర ప్రసాద్, సీఐలు వెంకటయ్య, రాజశేఖర్, నరసింహారావు, నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ రామారావు, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, ఎంవీఐలు సంపత్, సతీష్ కుమార్, కంటి డాక్టర్లు రంజిత్ కుమార్, స్వాతి, గ్లోబల్ హాస్పటల్ యాజమాన్యం క్రాంతి, భిక్షపతి పాల్గొన్నారు.

# ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ అధ్యక్షతన ఐఐఎంసీ 57వ స్నాతకోత్సవం; విద్యా విభాగం నూతన భవనానికి శంకుస్థాపన




న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 28:ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మాస్ కమ్యూనికేషన్ (ఐఐఎంసీ) డీమ్డ్ విశ్వవిద్యాలయం 57వ స్నాతకోత్సవం నేడు న్యూఢిల్లీ ప్రాంగణంలో జరిగింది. జనవరి 2024లో ఐఐఎంసీకి డీమ్డ్ విశ్వవిద్యాలయ హోదా వచ్చిన తర్వాత మొదటి బ్యాచ్ పట్టభద్రుల స్నాతకోత్సవం ఇదే.

గౌరవ ఉపరాష్ట్రపతి శ్రీ సీపీ రాధాకృష్ణన్ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యా విభాగం నూతన భవనానికి శంకుస్థాపన చేశారు. ఇది ఈ సంస్థలో మౌలిక సదుపాయాల విస్తరణలో ఒక ముఖ్యమైన అడుగు.

స్నాతకోత్సవంలో ఉపరాష్ట్రపతి శ్రీ సీపీ రాధాకృష్ణన్ ప్రసంగిస్తూ, జర్నలిజం సవాళ్లను విస్మరించకూడదని, అదే సమయంలో దేశాభివృద్ధిని, పురోగతిని కూడా సమానంగా చాటిచెప్పాలని అన్నారు. జర్నలిజం, అడ్వర్టైజింగ్, పబ్లిక్ రిలేషన్స్ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, సమాచార రంగ నిపుణులు ప్రజల ఆకాంక్షలను తీర్చిదిద్దుతారని, దేశ ప్రాధాన్యతలను చాటిచెబుతారని పురోగతికి స్ఫూర్తినిచ్చే కథనాలను సృష్టిస్తారని పేర్కొన్నారు. సృజనాత్మకత అనేది కేవలం వ్యాపార సాధనం మాత్రమే కాదని, అది సామాజిక మార్పుకు ఒక చోదక శక్తి అని ఆయన స్పష్టం చేశారు. సాంకేతికత, వేదికలు, మాధ్యమాలు మారుతూనే ఉంటాయని, కానీ జర్నలిజం, సమాచార రంగాలలోని ప్రాథమిక విలువలైన కచ్చితత్వం, నిష్పక్షపాతం, చిత్తశుద్ధి, బాధ్యతాయుతమైన పనితీరు విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని ఉపరాష్ట్రపతి చెప్పారు. సామాజిక ప్రయోజనం కలిగిన సమాచార వ్యవస్థను కొనసాగించాలని, ఆత్మవిశ్వాసం గల సమ్మిళిత భారత్ నిర్మాణానికి కృషి చేయాలని ఆయన పట్టభద్రులను కోరారు.

కేంద్ర సమాచార, ప్రసార, రైల్వే శాఖ మంత్రి శ్రీ అశ్వినీ వైష్ణవ్ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, భారత దేశంలోని అత్యున్నత విద్యా సంస్థలలో ఐఐఎంసీ ఒకటని పేర్కొన్నారు. ఇక్కడ చదివిన వారికి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయని, మీడియా రంగంలో ఇక్కడి పట్టభద్రులకు మంచి గుర్తింపు ఉందని ఆయన అన్నారు.

వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఐఐఎంసీ జర్నలిస్టుల కోసం ఒక ఫెలోషిప్ ప్రోగ్రామ్‌ను ప్రారంభిస్తుందని ఆయన ప్రకటించారు. సాంకేతికత, ఆర్థిక వ్యవస్థ, వ్యూహాత్మక రంగాలలో నైపుణ్యం సాధించడానికి, పరిశోధనలను పెంచడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ఐఐఎంసీలో ఇంక్యుబేటర్ ఏర్పాటును మంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. భారతీయ జానపద కథలను సాంకేతికతతో కూడిన కథా రూపాలుగా మారుస్తున్న స్టార్టప్ సహా వినూత్న స్టార్టప్ లను ఆయన అభినందించారు. భారత భవిష్యత్తు గమనాన్ని నిర్దేశించడంలో ‘జెన్ భారత్’ ప్రాముఖ్యతను ఆయన వివరించారు.

ఈ కార్యక్రమంలో ఆరు ప్రాంగణాలకు చెందిన తొమ్మిది పీజీ డిప్లొమా కోర్సుల నుంచి 509 మంది విద్యార్థులకు డిప్లొమాలు ప్రదానం చేశారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 35మందికి పతకాలు అందించారు. వీటిలో 23 పతకాలతో పాటు నగదు బహుమతులు కూడా ఉన్నాయి. గ్రేడ్, క్రెడిట్ విధానంతో కూడిన మార్కుల పత్రాలను డిజీలాకర్ ద్వారా అందుబాటులో ఉంచారు.

ఐఐఎంసీ ప్రస్తుతం ఎనిమిది పీజీ డిప్లొమా కోర్సులను, అనేక ఎంఏ కోర్సులను నిర్వహిస్తోంది. 2026-27 విద్యా సంవత్సరం నుంచి మూడు కొత్త ఎంఏ కోర్సులను కూడా ప్రారంభించనున్నారు.

# నల్లగొండను స్మార్ట్ సిటీగా రూపుదిద్దుదాం : మేయర్ బుర్రి చైతన్య




నల్గొండ, ఫిబ్రవరి 28: నల్లగొండ నగరాన్ని స్మార్ట్ సిటీగా రూపుదిద్దేందుకు రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పని చేద్దామని నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం నల్లగొండ కార్పొరేషన్ తొలి సమావేశం మున్సిపల్ కౌన్సిల్ హాల్ లో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నల్లగొండ పట్టణాన్ని రాబోయే కాలంలో అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు అంతా కలిసి కట్టుగా పని చేయాలని ఈ మేరకు కార్పొరేటర్లంతా సహకరించాలని కోరారు. ఏ చిన్న సమస్య వచ్చినా రాజకీయాలు పక్కన పెట్టి తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో మరిన్ని నిధులు మంజూరు చేయించుకుని అభివృద్ధికి బాటలు వేద్దామన్నారు.

పారిశుధ్యం, తాగునీరు, వీధిలైట్ల విషయంలో ఎప్పటికప్పుడు కార్పొరేటర్లు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. అదేవిధంగా నల్లగొండ పట్టణంలో ప్రజలందరికీ 24 గంటల పాటు తాగునీరు అందించే విధంగా ప్రణాళికల రూపొందించడం జరిగిందని, వచ్చే ఏడాది నాటికి 24 గంటల పాటు కృష్ణా జలాలు అందిస్తామని ఆమె తెలిపారు. విద్యుత్ సమస్య తలెత్తకుండా ఉండేందుకు ఇప్పటికే ఐదు సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టడం జరిగిందని, అందులో ఒకటి పూర్తయిందని మిగతా వాటిని కూడా త్వరలో పూర్తిచేసి వేసవిలో కరెంట్ సమస్య లేకుండా పని చేస్తామని తెలిపారు. ప్రకాశం బజార్‌లో చాలా సమస్యలు వస్తున్నాయని అందుకే అక్కడ ఉన్న వీధి వ్యాపారులను మరోచోట ప్రత్యామ్నాయంగా దుకాణాలు ఏర్పాటు చేయడం జరిగిందని, అక్కడ వారందరికీ కనీస సౌకర్యాలు అందించేలా కృషి చేస్తానని తెలిపారు.

వలువురు కార్పొరేటర్లు మాట్లాడుతూ వీధుల్లో పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉందని, వీధిలైట్లు లేకుండా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, దోమల ఉధృతి అధికంగా ఉందని మేయర్ దృష్టికి తీసుకురాగా వాటన్నిటిని పరిశీలించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పదో డివిజన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులు సాధ్యమైనంత వేగంగా నాణ్యతగా పూర్తి చేయాలని సభ్యులు కోరారు. ఈ సమావేశంలో కమిషనర్ బచ్చలకూరి శరత్‌చంద్ర, డిప్యూటీ మేయర్ అమేర్, కార్పొరేటర్లు మారగోని భవాని గణేష్, మందడి లిఖిత సైదిరెడ్డి, రేగట్టే అండాలు లింగస్వామి, దాసరి సాయి, రామగిరి అఖిల్, బాగవతు డిప్లా నాయక్, పేర్ల మల్లేశ్వరి, దొడ్డి రమేష్, రత్నపురం తారకమ్మ, గోవగాని స్వాతి, పెరిక యాదయ్య, ఇటుకల మంగమ్మ, ఇబ్రహీం, కేసాని వేణుగోపాల్ రెడ్డి, అబ్బగోని కవిత, బోయినపల్లి వేదశ్రీ, యామ కవితరాణి పాల్గొన్నారు.

# పొద్దున్నుంచి హాస్పిటల్‌లోనే.. ఇంటికెళ్లిన కాసేపటికే గుండెపోటుతో పదో తరగతి విద్యార్థిని మృతి

అమరావతి, ఫిబ్రవరి 28: ఏపీలోని ఎన్టీఆర్ జిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. గుండెపోటుతో పదో తరగతి విద్యార్థిని దుర్మరణం చెందింది. పొద్దుట్నుంచి గ్యాస్ట్రిక్ సమస్యతో ట్రీట్‌మెంట్ తీసుకున్న బాలిక.. ఫ్రెష్ అయిదామని ఇంటికి వెళ్లిన కాసేపటికే హార్ట్ ఎటాక్‌తో మరణించడంతో ఆమె తల్లిదండ్రులు తీవ్ర దు:ఖంలో మునిగిపోయారు. వివరాల్లోకి వెళ్తే.. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలంలోని వీరులపాడు గ్రామానికి చెందిన శీలం జాహ్నవి కంచికచర్ల పట్టణంలోని ఓ ప్రైవేటు స్కూల్‌లో పదో తరగతి చదువుతోంది. కుటుంబసభ్యులతో కలిసి కంచికచర్లలోనే నివాసం ఉంటోంది. కొంతకాలంగా జాహ్నవి గ్యా?స్ట్రిక్ సమస్యతో బాధపడుతున్నది. దీంతో నిన్న కంచికచర్లలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తీసుకెళ్లారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆమెకు వైద్యులు చికిత్స అందించారు. అయితే ఇల్లు దగ్గరలోనే ఉండటంతో ఫ్రెష్ అయి వస్తామని తల్లిదండ్రులతో కలిసి జాహ్నవి ఇంటికి వెళ్లింది. బాత్‌రూంలో ఫ్రెష్ అవుతుండగా జాహ్నవికి ఛాతిలో నొప్పి వచ్చి కుప్పకూలింది. దీంతో హుటాహుటిన మళ్లీ అదే ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ సీపీఆర్ అందించినప్పటికీ లాభం లేకుండా పోయింది. కాగా గుండెపోటుతో జాహ్నవి మృతిచెందినట్లుగా వైద్యులు నిర్ధారించారు.

# పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలి : సర్పంచ్ శ్యామల

నల్గొండ, ఫిబ్రవరి 28: పౌర హక్కులపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని కట్టంగూర్ సర్పంచ్ ముక్కామల శ్యామలా శేఖర్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కాలనీలో శనివారం రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ సభ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం పౌరులందరికీ సమాన హక్కులు కల్పించిం దన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రక్షణ కల్పించే చట్టాలున్నాయని, వాటి గురించి అవగాహన కలిగి ఉండడం ఎంతో అవసరమన్నారు. బాల్య వివాహాలు సమాజానికి ముప్పని, చిన్నారుల భవిష్యత్ ను నాశనం చేసే దురాచారాన్ని పూర్తి గా నిర్మూలించాలన్నారు. పౌర హక్కులకు భంగం కలిగించడం నేరమని ప్రతి ఒక్కరు ఇతరుల హక్కులలో జోక్యం చేసుకోవద్దన్నారు. కాలనీలో తాగునీరు, రహదా రులు, విద్యుత్ సంక్షేమ పథకాల అమ లు వంటి సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ కార్యాలయ జూనియర్ సహాయకులు భాగ్యలక్ష్మి, జీపీఓ అల్లావుద్దీన్, వార్డు సభ్యులు మైనం ఉమా అంబేద్కర్ పాల్గొన్నారు.

# తెలుగు భాషకు ఖండవల్లి ఎనలేని సేవ

## మార్చి 1...ఖండవల్లి లక్ష్మీరంజనం జయంతి



**తన ఇంటిలోనే వేద పాఠశాలను 1980లో స్థాపించి సర్వ వర్ణాల వారికి తానే వేదాన్ని స్వయంగా బోధించారు. ఆంధ్ర రచయితల సంఘానికి 1957లో అధ్యక్షులై అనేక గ్రంథాలను ముద్రించారు.**

తెలుగునాట తెలుగు భాష నేర్చు కోవడానికి అవకాశాలు మృగ్యమైన కాలంలో మాతృభాషపై మమకారం తో విద్యార్థులకు తెలుగు భాష నేర్చుకునే అవకాశం కల్పించడానికి ఆచార్య ఖండవల్లి లక్ష్మీ రంజనం చేసిన కృషి అనన్య సామాన్యం. సానుకూల దృక్పథం తో, అంది వచ్చిన అవకాశాన్ని సద్విని యోగం చేసుకుని, మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పరిపాలనా కాలంలో తెలుగు సాహి త్యానికి, చరిత్రకు ఖండవల్లి లక్ష్మీ రంజనం విశేష సేవలు అందించా రు. ఉస్మానియా విశ్వ విద్యాలయం లో ఆచార్యుడిగా పనిచేసిన ఆయన విద్యార్థుల హృదయాల్లో సుస్థిర స్థానం సంపా దించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం లో తెలుగు భాషకు ప్రముఖ స్థానం లభించడం వెనుక ఆయన విశేష కృషి దాగి ఉంది.

ఆంధ్రప్రదేశ్ లో ప్రథమంగా ప్రాచ్య కళాశాలను, తెలుగు మీడియం సాయం కళాశాలను, ఒక సంగీత పాఠశాలను నెలకొల్పి, వాటికి విశాలమైన భవనాలు కట్టించారు. తన ఇంటిలోనే వేద పాఠశాలను 1980లో స్థాపించి సర్వ వర్ణాల వారికి తానే వేదాన్ని స్వయంగా బోధించారు. ఆంధ్ర రచయితల సంఘానికి 1957లో అధ్యక్షులై అనేక గ్రంథాలను ముద్రించారు. ఇంగ్లీషు, తెలుగు భాషలలో శర వేగంగా రాసేవారు. మద్రాసు మెయి ల్, దక్కన్ క్రానికల్, భారతి, కృష్ణా, స్రవంతి మొదలైన పత్రికలలో అనేకమైన వ్యాసాలు ప్రకటించారు.

ఖండవల్లి లక్ష్మీరంజనం ( మార్చి 1, 1908 – జూన్ 18, 1986) సుప్రసిద్ధ సాహిత్యవేత్త, పరిశోధకులు. ఆయన తూర్పు గోదావరి జిల్లా పెదపూడి గ్రామంలోని మాతా మహులైన కోరాడ నరసింహులు ఇంటిలో మార్చి 1, 1908 న జన్మిం చారు. సూర్యనారాయణ, సీతమ్మ తల్లి దండ్రులు. తండ్రి ఉద్యోగ రీత్యా వరంగల్లుకు రావడంతో ఆయన మాధ్యమిక, ఉన్నత పాఠశాల విద్యలు మట్టెవాడలో, హనుమ కొండ లోను పూర్తయ్యాయి. తరువాత ఉన్నత విద్యకై హైదరాబాదు చేరుకుని 1924లో నిజాం కళాశాల లో బీఏ సంస్కృతం చదివి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుల య్యారు. 1928లో నిజాం కళాశాలలో తెలుగు, సంస్కృతం, ప్రాచీన భారత చరిత్రలలో బి.ఎ. పట్టా పొందారు.

తరువాత సిటీ కళాశాలలో అధ్యాపకులుగా చేరి 1936లో తెలుగు, సంస్కృతాలలో ఎం.ఎ. పరీక్షలో మద్రాసు ప్రెసిడెన్సీలో సర్వ ప్రథము లుగా ఉత్తీర్ణులయ్యారు. ఖండవల్లి 1936 నుంచే సాహిత్యసేవ ప్రారం భించారు. 'తెలుగు దుక్కి' శీర్షికతో వ్యాసాలు ప్రచురించారు. త్రివేణి లాంటి ఆంగ్ల పత్రికల్లో ఆధునిక కవిత్వం గురించి అనేక వ్యాసాలు రాశారు.

1936లో ఎంఏ (తెలుగు సంస్కృ తం)లో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై ఉస్మానియా విశ్వ విద్యాలయంలో తెలుగు లెక్చరర్ గా చేరారు. రాయ ప్రోలు సుబ్బారావు పదవీ విరమణ చేశాక ఆచార్య (ప్రొఫెసర్) పీఠాన్ని అధిష్టించారు.

ఖండవల్లికి విద్యార్థి దశ నుంచే ఆదిరాజు వీరభద్రరావు లాంటి పరిశోధకులతో, గోలకొండ పత్రికా సంపాదకులు సురవరం ప్రతాపరెడ్డి లాంటి ప్రజా సాహిత్య సేవకులతో, లోకనంది నారాయణ లాంటి సాహిత్య పోషకులతో పరిచయం ఏర్పడింది.

ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో అధ్యాపకులుగా చేరి, తరువాత 1946లో ఆ శాఖకు అధ్యక్షులై, 1964లో పదవీ విరమణ చేశారు. ఆయన కృషి కారణంగా తెలంగాణలో 1956 నుంచి ప్రాచ్య భాషాధ్యయనంలో డిగ్రీ తరగతులు (బీఓఎల్) మొదల య్యాయి. 1957 నుంచి ఓరియం టల్ కళాశాలలు సాయంకాలం పూట పనిచేసేలా ప్రారంభ మయ్యాయి. ఇంగ్లీషు భాషా పరిచయం లేని పేదసాదా విద్యార్థు లు ఈ కళాశాలల్లో చదివి, ఎంఏ తెలుగు, సంస్కృతం పట్టాలు పొంది కళాశాలల ఉపన్యాసకులు కాగలిగారు. 1966లో తెలుగు మాధ్యమంలో సాయం డిగ్రీ కళాశాలను స్థాపించారు. 1960లో హైదరాబాదులో వేద పాఠశాలను ప్రారంభించి, తాను కూడా తరగ తులు తీసుకునేవారు. ఉస్మానియా లో ఆయన కాలంలో తెలుగు శాఖ బాగా అభివృద్ధి చెంది, తెలుగు ఎం.ఎ. చదివే విద్యార్థుల సంఖ్య పెరిగి, 1952 నుండి తెలుగులో పి.హెచ్.డి. పట్టాలకు పరిశోధన ప్రారంభమైంది.

ఆయన రాసిన పుస్తకాల్లో ఆంధ్రుల చరిత్ర? సంస్కృతి, ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహము, తెనుగుదుక్కి, లక్ష్మీరంజనం వ్యాసావళి, ఆంధ్రదేశ చరిత్ర భూగోళ సర్వస్వము మూడు సంపుటాలు, కాసె సర్వప్ప రాసిన సిద్దేశ్వర చరిత్రము, శ్రీనాథుని హర విలాసము (పరిష్కరణ గ్రంథాలు) ప్రసిద్ధాలు. ఆయన ఆంధ్ర మహా భారతం పరిశోధన ప్రతిని ఎనిమిది సంపుటాలుగా తెలుగు శాఖ పక్షాన ప్రకటించారు.

వివేకానంద ఎడ్యుకేషనల్ సొసైటీ పేరుతో ఒక విద్యాసంస్థను ప్రారం భించి బాల బాలికలకు వేరువేరుగా ఉన్నత పాఠశాలలను నెలకొల్పారు.

కొమర్రాజు లక్ష్మణరావు... విజ్ఞాన సర్వస్వం ముద్రించడంలో ఖండవ ల్లి విశిష్టమైన కృషిచేశారు. ఆయన 'ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహము' అనే చక్కని రచన చేశారు. సోదరు డు ఖండవల్లి బాలేందు శేఖరంతో కలసి తెలుగులోను, ఇంగ్లీషులోను రచించిన 'ఆంధ్రుల చరిత్ర – సంస్కృతి' అమూల్యమైన గ్రంథం.

హైదరాబాద్ లోని శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయం కార్యదర్శిగా రెండేళ్లపాటు పనిచేశారు. పుస్తకాల సేకరణ, చందాల కోసం తెలంగాణ అంతటా పర్యటించారు. వర్ధంతు లు, జయంతులు ఎన్నో జరిపారు. ఆంధ్ర సారస్వత పరిషత్ సభ్యులు గా పనిచేసి దాని విస్తరణకు విశేష కృషి చేశారు. 'నిజాం రాష్ట్ర గ్రంథాలయ సంఘం' కార్యదర్శిగా కూడా పనిచేశారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధ్యక్షులుగా 1964లో విశ్రాంతి తీసుకున్నాక, మరో 22 సంవత్సరాలు సాహిత్య సేవ చేసి, 1986, జూన్ 18న హైదరాబాద్‌లో మరణించారు. ఆయన స్థాపించిన ఆంధ్ర ప్రాచ్య కళాశాల ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం ప్రభుత్వ ప్రాచ్య కళాశాలగా అభివృద్ధి చెందింది. ఖండవల్లి శత జయంతి, కళాశాల స్వర్ణోత్సవాలు 2008లో హైదరాబాదులో ఘనంగా జరిగా యి. ఈ సందర్భంగా ప్రత్యేక సంచికను ప్రచురించారు.



–రామ కిష్టయ్య
సంగన భట్ల,
9440595494

# కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ డే

## –ఇన్క్రెడిబుల్ ఇండియా 2026 కార్యక్రమం



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 28: నేటినిజం ప్రతినిధి): కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వారి ఆధ్వర్యంలో ఈరోజు జాతీయ సైన్స్ డే ఇన్క్రెడిబుల్ ఇండియా 2026 కార్యక్రమంను అత్యద్భుతంగా నిర్వహించారు.ముఖ్య అతిధులుగాతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విఫ్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర సభ్యులు (కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టరు) ప్రతాప రామకృష్ణ, వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లుజ్యోతి ప్రజ్వలన చేశారు.

ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు"బి అనే విధముగా విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి దేశానికి మంచి పేరుతేవాలని అన్నారు.జాతీయ సైన్స్ డే భాగముగా ప్రతి సంవత్సరం ప్రభుత్వం విద్యార్థుల్లో ఉన్నటువంటి నైపుణ్యములను వెలికి తీసేలా ఇన్స్పైర్ అవార్డుబి అనే ప్రోగ్రామ్ ఏర్పాటు చేసి వారిలో ఉన్న శాస్త్రవేత్తల స్థాయి నైపుణ్యాలను వెలికి తీస్తున్నారు అన్నారు.ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూవిద్యార్థులు మన గొప్పనైనా భారతదేశం యొక్క వైవిధ్యం,సాంప్రదాయాలు, విలువలను ప్రతి బింబించే విధముగా వారి కళా ప్రదర్శనలను మరియు ప్రాజెక్టులను ప్రదర్శించారని కోనియా డారు. అనంతరం పాఠశాలల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ మాట్లాడుతూపిల్లల యొక్క మంచి భవిష్యత్తునకు స్కూలు నుండి మంచి పునాది వేసుకోవాలని సందేశమిచ్చారు.పిల్లలలో దాగి ఉన్న తెలివితేటలను వెలికి తీయడానికి ఇది ఒక మంచి కార్యక్రమం అని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులు చదువుతో పాటుగా శాస్త్ర విజ్ఞానం, కళలు సంబంధించిన విషయాలపట్ల ఉత్సాహం ప్రదర్శించారని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# గ్రామాభివృద్ధికి కృషి చేయండి.. త్రిపుర గవర్నర్‌కు గానుగుబండ వాసుల వినతి



నల్గొండ, ఫిబ్రవరి 28: తాను పుట్టిన సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని ఆ గ్రామ వాసులు త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసే నారెడ్డిని కోరారు.

ఈ మేరకు శనివారం ఆయనను హైదరా బాద్‌లోని లోక్ భవన్‌లో గ్రామ సర్పంచ్ మాతంగి వెంకటమ్మ కరుణాకర్ ఆధ్వర్యంలో గ్రామ స్తులు కలిసి ఘనంగా సన్మానించి విన్నవించారు. అనంతరం గవర్న ర్‌కు గ్రామంలో గల వారి పాత ఇంటి స్థలాన్ని గ్రామ పంచా యతీకి ఇవ్వాలని, అలాగే గ్రామంలో రూ.50 లక్షల నిధులతో సీసీ రోడ్డు ఏర్పాటు చేయాలని, కర్విరాల నుండి గానుగుబండ, వెంపటి వరకు రోడ్డు నిర్మాణం చేయడం తో పాటు గ్రామంలో 50 ఇల్లు మంజూరు చేయాలని, బీసీ కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేయాలని లిఖిత పూర్వకంగా ఆయన దృష్టికి తీసుకువెళ్లారు.

సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి గ్రామాభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తానని గవర్నర్ ఈ సందర్భంగా హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు.

గవర్నర్‌ను కలిసిన వారిలో మాజీ ఎంపీపీ గుండగాని కవిత రాములు గౌడ్, అశోక్ రెడ్డి, చిత్తరంజన్ రెడ్డి, దయాకర్ రెడ్డి, గడ్డం శ్రీనివా సరెడ్డి, సుధాకర్‌రెడ్డి, మాజీ సర్ప ంచ్ నల్లు రాంచంద్రారెడ్డి, వెలి శాల వెంకన్న, మాజీ ఎంపీటీసీ దుర్గయ్య, మాజీ సింగల్ విండో డైరెక్టర్ కుశల వరెడ్డి, యనగం దుల రామచంద్రయ్య, పోలేపాక సోమయ్య, పోలేపాక రవి, పంజాల సతీశ్, భూపతి సైదు లు, పోలేపాక సతీశ్, అబ్బగాని రవి, రమేశ్, సతీశ్ ఉన్నారు.

# అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



కరీంనగర్, ఫిబ్రవరి 28: (నేటినిజం ప్రతినిధి) అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్ సివి రామన్ కి ఘన నివాళి అర్పించారు.ముఖ్య అతిథిగాఅల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి హాజరై, సర్ సివి రామన్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. సర్ సివి రామన్ భారతదేశ వైజ్ఞానిక రంగానికి ఎనలేని సేవలు చేశారని, వారు చేసిన సేవలకు గుర్తింపుగా ప్రతిష్టాత్మక నోబెల్ బహుమతిని ప్రదానం చేయడం జరిగినదని అన్నారు.భారతదేశ అత్యున్నత పౌర పురస్కారమైన భారతరత్నను పొందిన గొప్ప శాస్త్రవేత్త సర్ సివి రామన్ అన్నారు.డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు వారి యొక్క ప్రతిభను పెంపొందించుకొని నూతన విషయాలను కనుగొనాలని, తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా వైజ్ఞానిక శాస్త్రంలోని విషయాలను సమగ్రంగా, విశ్లేషణాత్మకంగా తెలుసుకొని నూతన ఒరవడిని సృష్టించాలని తెలిపారు .ప్రత్యేకంగా రామన్ రూపొందించినటువంటి రామన్ ఎఫెక్ట్ నేడు ప్రాచుర్యంలోకి పొందడానికి కారణం వారి యొక్క కఠోర శ్రమ, ధృఢ సంకల్పమని అన్నారు.విద్యార్థుల ప్రదర్శనలుసౌరశక్తి, ఆహారపు గొలుసు, కృత్రిమ మేధస్సు, రోబో టెక్నాలజీ, సేంద్రియ ఎరువులతో కూరగాయల పండించడం, కూరగా యలు వల్ల ఫలాలు, పరిశుభ్రత ప్రాముఖ్యత, మ్యాక్స్ ట్రీ, గణితంతో గమ్మత్తు, పదాలతో కేళి, తదితర అం శాల గురించి ప్రదర్శనలు ఇచ్చారు.సివి రామన్ విశిష్టతను తెలియపరిచే విధంగా ప్రదర్శించిన నృత్య ప్రదర్శ నలు ఆలోచిం పజేసా యి.విద్యార్థుల్లో సైన్స్ శాస్త్రం పట్ల ఆసక్తి పెంపొందిం చడమే కాకుండా దానిలో పట్టు సాధించే విధంగా కృషి చేస్తున్న సైన్స్ ఉపాధ్యాయులను ఈ సందర్భం గా ఘనంగా సన్మానించారు. ఈకార్య క్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నగరాలు, కుటుంబాలు, కలలను చేరువ చేస్తున్న అహ్మదాబాద్- ధోలేరా ఎక్స్‌ప్రెస్‌వే

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 28: 109.019 కిలోమీటర్ల పొడవైన అహ్మదాబాద్–ధోలేరా గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్‌వే (ఎన్ఈ–8) ఇకమీదట భారత్‌మాల పరియోజన కింద నిర్మించిన ఒక రహదారి మాత్రమే కాదు... ఇది ప్రజల జీవనాడిగా మారింది. గ్రామాలను నగరాలతో, కుటుంబాలను తగ్గిన ప్రయాణ సమయంతో, ఆకాంక్షలను అవకాశాలతో ఇది అనుసంధానిస్తుంది.

అహ్మదాబాద్, భావ్‌నగర్ జిల్లాల గుండా వెళ్ళే ఈ ఎక్స్‌ప్రెస్‌వే... ధోలేరా స్పెషల్ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్ (డీఎస్ఐఆర్), ప్రస్తుత తీరప్రాంత రహదారిని సజావుగా అనుసంధానిస్తుంది. ఈ ప్రాంత ప్రజల జీవన విధానాన్ని, ప్రయాణాన్ని, కలలను ఇది పునర్నిర్వచిస్తుంది. మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.5,800 కోట్లతో నిర్మించిన ఈ ఎక్స్‌ప్రెస్‌వే ఈ ప్రాంతంలో అత్యంత ముఖ్యమైన మౌలిక సదుపాయాల పెట్టుబడుల్లో ఒకటిగా ఉంది.

తుది కార్యాచరణ సంసిద్ధతను అంచనా వేసేందుకు వీలుగా ప్రయాణికులు వేగంగా, సాఫీగా ప్రయాణించడానికి ఈ ఎక్స్‌ప్రెస్‌వేను పరీక్షించేందుకు ప్రజలకు అందుబాటులో ఉంచారు.

గాంధీనగర్, భావ్‌నగర్ మధ్య తరచూ ప్రయాణించే నరేంద్ర సింగ్ చుడాస్మా వంటి ప్రయాణికులకు ఈ ఎక్స్‌ప్రెస్‌వే వారి ప్రయాణ సమయంలో అమూల్యమైన మార్పును తీసుకువచ్చింది. "గతంలో ఈ ప్రయాణం కోసం మూడున్నర నుంచి 4 గంటలు పట్టేది. ఇప్పుడు నేను రెండున్నర నుంచి రెండు గంటల నలభై ఐదు నిమిషాల్లోనే గమ్యానికి చేరుకుంటున్నాను. గతంలో రహదారిపై ప్రయాణంలోనే ఎక్కువ సమయం వెచ్చించడంతో నా కుటుంబానికి తగినంత సమయం ఇవ్వలేకపోయాను. ఇప్పుడు, నేను ఆదా చేసే 2 నుంచి రెండున్నర గంటల సమయం వారితో గడుపుతున్నాను." అని నరేంద్ర సింగ్ తన అనుభవాన్ని పంచుకున్నారు.

ఈ ఎక్స్‌ప్రెస్‌వే ధోలేరా ఆర్థిక సామర్థ్యాన్ని పెంపొందించే అవకాశాలను అందిస్తుంది. ఈ కనెక్టివిటీ పెట్టుబడిదారుల్లో నెలకొన్న సంకోచాలను పూర్తిగా తొలగించిందని యదురాజ్ సింగ్ చుడాస్మా అభిప్రాయపడ్డారు.

"ఈ ఎక్స్‌ప్రెస్‌వే ప్రారంభంతో పెట్టుబడిదారులు సులభంగా ప్రయాణించవచ్చు, సమయం ఆదా చేసుకోవచ్చు. అహ్మదాబాద్ నుంచి ధోలేరా చేరుకోవడానికి ఇప్పుడు కేవలం 45 నిమిషాలే పడుతోంది. ఇది చాలా కీలకం. పెట్టుబడిదారులు సంతోషంగా ఉన్నారు. వారు ధోలేరాలో పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ రహదారితో కనెక్టివిటీ అంతరం తొలగిపోయింది" అని ఆయన పేర్కొన్నారు.పిప్లి గ్రామ నివాసి హర్షదీప్ సింగ్ చుడాస్మా విషయంలో ఈ ఎక్స్‌ప్రెస్‌వే అతని కుటుంబం నగరంతో కలిగి ఉన్న సంబంధాన్ని పూర్తిగా మార్చివేసింది.

# వేములవాడ ఘనంగా ప్రపంచ టైలర్స్ దినోత్సవం



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 28: నేటినిజం ప్రతినిధి): టైలర్ దినోత్సవం సందర్భంగా శనివారం రోజున వేములవాడ పట్టణంలో లేడీస్ టైలర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఒకరినొకరు సీట్లు తినిపించుకున్నారు.ఈ సందర్భంగా లేడీస్ టైలర్ అధ్యక్షులు సింగర్ శ్రీను మాట్లాడుతూటైలర్స్ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా దేశంలో 1819 జన్మించిన విలియమ్స్ అతి చిన్న వయసులోనే 1845 కుట్టు మిషన్ రూపొందించి, ఫిబ్రవరి 28న ప్రపంచానికి అంకితమిచ్చాడనీ, ఈ వృత్తి పైన ఎన్నో కుటుంబాలు ఆధారపడి జీవిస్తున్నారన్నారు. ఈ గొప్ప వ్యక్తిని గుర్తుంచుకొని టేలర్ డే సంబరాలు జరుపుకున్నామనీ, ఈ కార్యక్రమంలోగౌరవ అధ్యక్షులు వాసం భూమేశ్వర్, అధ్యక్షులు సింగర్ శ్రీను, క్యాషియర్ పాషా, ప్రధాన కార్యదర్శి కోడం సురేష్, ఉపాధ్యక్షులు గుడిసెల ఆశ, పచారా కార్యదర్శి సతీష్, యూనియన్ సభ్యులు గణేష్, భాగ్యశ్రీ, మానస తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల, వేములవాడ పోలీసుల ఆధ్వర్యంలో డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు

## – జిల్లా ఎస్పీ మహేష్ బి గితే



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 28: నేటినిజం ప్రతినిధి): సిరిసిల్ల,వేములవాడ పోలీసుల ఆధ్వర్యంలో కాత్యాయని,ఎల్.వి ప్రసాద్ హాస్పిటల్స్ సిరిసిల్ల, లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ,మాతృ శ్రీ ,శ్రీ వర్ష కంటి హాస్పిటల్స్ వేములవాడ వారి సహకారంతో డ్రైవర్లకు ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రారంభించి,పరీక్షల అనంతరం అవసరమైన వారికి జిల్లా ఎస్పీ కంటి అద్దాలు అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి గితే మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరైవ్–అలైవ్ కార్యక్రమంలో భాగంగా సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశామని,రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల పాత్ర కీలకమన్నారు. వయస్సు పెరిగే కొద్ది కంటి చూపు మందగించడం సహజమని, ముఖ్యంగా ప్రజలను తరలించే ప్యాసింజర్ వాహనాలకు చెందిన డ్రైవర్లు తమ కంటి చూపుపై మరింత శ్రద్ధ వహించాలని, పబ్లిక్ ట్రాన్స్‌పోర్టు వాహనాల్లో ప్రయాణించే ప్రయాణికులను వారి గమ్య స్థాలను క్షేమంగా చేరవేయాల్సిన బాధ్యత డ్రైవర్లపై వుందన్నారు.ముఖ్యంగా కంటి చూపుతో బాధపడే వారు వాహనం నడపడం ద్వారా రోడ్డు ప్రమాదాలు జరిగే అస్కారం అధికమని, రోడ్డు ప్రమాదాల నివారణకై డ్రైవర్లు సైతం నిరంతం కంటి పరీక్షలు నిర్వహించుకోవడం క్షేమకరమన్నారు. వాహనం నడిపేటప్పుడు ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమాలు తప్పక పాటించాలని,ద్విచక్ర వాహనం నడిపే సందర్భల్లో తప్పక హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, ఓవర్ స్పీడ్, ఓవర్ లోడింగ్, ర్యాష్ డ్రైవింగ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ సందర్భంగా కాత్యాయని,ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్స్ సిరిసిల్ల వారికి ,లయన్స్ క్లబ్ ఆఫ్ వేములవాడ ,మాతృ శ్రీ హాస్పిటల్, శ్రీ వర్ష కంటి హాస్పిటల్స్ వేములవాడ వారికి జిల్లా ఎస్పీ కృతజ్ఞతలు తెలిపారు.ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి, డిఎస్పీ నాగేంద్రచారి, ఇన్స్పెక్టర్ లు కృష్ణ,వీరప్రసాద్, ఎస్ఐ లు,డాక్టర్ చికోటి సంతోష్, లయన్స్ క్లబ్ సిబ్బంది , డ్రైవర్లు పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 28: నేటినిజం ప్రతినిధి): ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు,వ్యాసరచన,క్విజ్ పోటీలు నిర్వచించారు. తదనంతరం విద్యార్థులు తయారు చేసిన నమూనాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎజీయం ముద్రకోల రాజు ,ప్రముఖ అశ్విని హాస్పిటల్ చైర్మన్ వైద్య నిపుణులు డాక్టర్ సత్యనారాయణ స్వామి, ప్రకృతి ప్రేమికుడు దుంపేన రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ సత్యనారాయణ స్వామి మాట్లాడుతూ నిజ జీవితంలో సైన్స్ యొక్క ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో డీన్ రవీందర్, ఇంచార్జీలు ఓదెలు,దివ్య,పూర్ణిమ, ఎట శేఖర్, ప్రశాంత్,భాస్కర్,సతీష్ శ్రీకాంత్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com